వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

బుధవారం 2,ఆగష్టు , 2023 16 పేజీలు


## మన ఊరు మన బడి పనులను పర్యవేక్షించిన కలెక్టర్



16లో.. కలెక్టర్ ప్రావీణ్య

# బాలల భవిష్యత్తుకు తొలిమెట్టు





2 లో..

**ప్రభాతవార్త, వరంగల్ ఎడ్యుకేషన్ :**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాల పెంపుకు, గుణాత్మక మార్పుకై ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలు తగ్గుతున్న నేపథ్యంలో 1 నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 23,179 ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 2022, ఆగస్టు 15న ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.


- నేటి నుండి ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- మూడు దశల్లో ఇవ్వనున్న శిక్షణ
- అభ్యాసన సామర్థ్యాల పెంపుకై ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపు

## ఉప్పరపల్లి రహదారికి మహర్ధశ

- ఇప్పటికే మొదలైన నిర్మాణ పనులు
- వేగంగా రోడ్డు నిర్మాణం.. ప్రయాణం సులభతరం
- చెన్నారావుపేట నుండి మచ్చాపురం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణం
- రూ.32 కోట్లు మంజూరి .. మాట నిలుపుకున్న ఎమ్మెల్యే పెద్ది

**చెన్నారావుపేట, ప్రభాతవార్త:**

కొద్ది రోజుల క్రితం వరకు అడుగడుగున గుంతలు ఇరుకు రోడ్డుతో నరకం చూపించి ఉప్పరపల్లి ప్రధాన రహదారికి నేడు నిధుల మంజూరితో మహర్ధశ రానుంది. ప్రయాణమే అతికష్టంగా కొనసాగే ఈ రోడ్డు ఏకంగా డబుల్ రోడ్డుగా మారబోతుండటంతో ఈ మార్గంలో ప్రయాణం ఎంతో సులభతరం కానుంది.



2 లో..

## వరద ప్రభావిత ప్రాంతాలలో పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి



పకడ్బందీగా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి 2లో..



**ములుగు ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో భారీ వర్షాలు నేపథ్యంలో వరద ఉధృతి ప్రాంతాలలో చేపడుతున్న సహాయక చర్యలపై ఆర్డిఓ, మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి టెలికాన్ఫరెన్స్ ద్వారా మండలాల వారీగా సమీక్షించారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి



జిల్లా కలెక్టర్ శశాంక 16లో..

## జంట నగరాల్లో కేంద్ర బృందం పర్యటన



2లో.. భారీ వరద నష్టాన్ని కేంద్రబృందానికి వివరించిన కలెక్టర్లు

**ప్రభాతవార్త- హన్మకొండ:**

భారీ వర్ష బీభత్సంతో జంట నగరాలు వరదలతో తీవ్రమైన ముంపుకు గురైన నేపథ్యంలో ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం హన్మకొండ, వరంగల్ పట్టణాలను సందర్శిచారు.

# బాలల భవిష్యత్తుకు తొలిమెట్టు

(మొదటి పేజీ తరువాయి..)

సత్ఫలితాలు రావడంతో 2023-24 విద్యా సంవత్సరం కూడా అమలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. 2020లో వ్యాప్తి చెందిన కరోనా కారణంగా విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. రెండు విద్యా సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయి చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. సామర్థ్యాలు తగ్గడంతో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. మూస పద్దతిన కాకుండా పాఠ్య ప్రణాళికలను తయారు చేసి భోదనోపకరణాలతో భోదిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతాయి. భోదనా విధానం కూడా సులువు అవుతుంది. భోదనోపకరణాలతో విద్యా భోదన చేస్తే ఉపాధ్యాయుల్లో కూడా పోటీతత్వం నెలకొంటుంది. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలోనే ఈ విద్యా స ంవత్సరం కూడా తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సులభతర భోదనకు కార్యాచరణ సిద్ధం చేశారు. నేటి నుండి ఈ నెల 8 వరకు దశల వారీగా ఉపాధ్యాయులకు మండల స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. తరగతి గదిలో 45 నిమిషాలు భోదన, మరో 45 నిమిషాలు అభ్యాసన కృత్యాలు సాధన చేయాలి. ఈ మేరకు విద్యార్థులకు వర్క్‌బుక్స్ కూడా పంపిణీ చేశారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. రోజు వారీ భోదన ప్రణాళికలు, పీరియడ్ ప్లాన్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్(టిఎల్‌ఎం)పై శిక్షణ ఉంటుంది. ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల్లో ఇద్దరికి, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాలల్లో ఒక్కరికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణను మండలాల్లో మండల విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో ఉపాధ్యాయులు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం తొలిమెట్టుపై పర్యవేక్షణ కొనసాగనుంది. శిక్షణ పూర్తి కాగానే పాఠశాలల్లో రెండవ విడత తొలిమెట్టు కార్యక్రమం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల సంఖ్య మెరుగుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. గత నెల జూలై మాసమంతా పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యాభోదన చేసిన అనంతరం చెప్పిన పాఠాన్ని విద్యార్థులతో చదివించి వారిలో సామర్థ్యాల పెంపుకు కృషి చేశారు. అదే విధంగా లైబ్రరీ, క్రీడలకు ప్రత్యేక పీరియడ్ కేటాయించారు. దీంతో విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించు కుంటున్నారు. క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు. మన ఊరు - మన బడి పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కావడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్ధశ కలిగింది. మరి కొన్ని పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలగనున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు, విద్యార్థుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

# జంట నగరాల్లో కేంద్ర బృందం పర్యటన



(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం ఎన్‌డిఎంఎ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి(టీం లీడర్), డిప్యూటి సెక్రటరీ అనిల్ గైరోల, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్, ఎన్‌ఆర్‌ఎస్సీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్యపాండే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రహదాలతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం జిల్లాలో వరద నష్టాన్ని సహాయక చర్యలను అంచనా వేయడంతో పాటు కేంద్ర సహాయాన్ని ఆమోదించడానికి తుది సిఫారసు చేయడానికి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా జిల్లాలో భారీ వర్షాల వల్ల సుమారు 450 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు వివరించారు. హనుమకొండ జిల్లాలో 58 సెం.మీ వర్షపాతం నమోదు అయిందని తెలిపారు. ఈ భారీ వర్షఆల వల్ల మొత్తం 14 మండలాల్లో ప్రభావితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఈ వర్షాలకు ఆరుగురు చనిపోయారని, 26 జంతువులు చనిపోయాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 41 చెరువులు దెబ్బతిన్నాయని 3వేల 65 మీటర్ల మేర రోడ్డు కోతకు గురైందని వీటి అంచనా నష్టం 40కోట్ల32 లక్షలుగా ఉందని అన్నారు. పిఆర్ 61 రోడ్డు, 138.78 కి.మీ దెబ్బతిన్నాయి. అంచాన నష్టం 59 కోట్ల 31లక్షలు జిల్లాలో 231 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో రమేష్, కుమార్, సీపీవో సత్యనారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెవిన్యూ ఆర్‌అండ్‌బి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలలో పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)

భారీ వర్షాల వరద ప్రభావిత ప్రాంతాలలో పకడ్బందీగా ఇంటింటి సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూలై 25 నుండి కురిసిన అతిభారీ వర్షాల కారణంగా ఏటూరునాగారం, తాడ్వాయి మండలాలలో అధిక నష్టం జరిగిందని, కొండాయి గ్రామం వరద ముంపుకు గురైందని, జూలై 31న రాత్రి ఆ గ్రామంలోని 116 మంది నివాసితులందరికీ, ఏటూరునాగారంలోని బాలికల కోసం పోస్ట్ మెట్రిక్ హాస్టల్ పునరావాస కేంద్రానికి మార్చడమైనదని తెలిపారు. పూర్తిగా ప్రజలు కోలుకునే వరకు పునరావాస కేంద్రాలు కొనసాగుతాయని, కేంద్రంలోనే ఉండాలని అన్నారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి రోజుకు 3 సార్లు ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు అందించబడతున్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను సమీపంలోని ఆసుపత్రి లేదా జిల్లా ఆసుపత్రికి తరలించడానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొండాయి గ్రామానికి 15 మంది పంచాయతీ కార్యదర్శులను నియమించి, ప్రతి షిఫ్ట్‌కు 5 గురు వరదల కారణంగా ఏర్పడిన చెత్తను తొలగించి, మొత్తం గ్రామాన్ని సాధారణ స్థితికి తీసుకురావడం, కొండాయి గ్రామం పరిసరాలు పారిశుధ్యం ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. నష్టాలు అంచనాలు రూపకల్పనతో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిష్పక్షపాతంగా పకడ్బందిగా తయారు చేయాలని చెప్పారు. సర్వే నెంబర్, పంట దెబ్బతిన్న విస్తీర్ణం సమగ్రంగా తెలియజేయాలని సూచించారు. నష్టపు అంచానలు రూపకల్పనకు టీములు పకడ్బందీగా నివేదిక అంధించాలని ఆదేశించారు. దెబ్బతిన్న పంటలు, పశువులు, రోడ్లు ఇతర జరిగిన నష్టాలు తదిర వాటి ఫోటోలతో సహా నివేదికలతో అందజేయాలని అధికారులను ఆదేశించారు. నిరంతారయ వర్షాలు, గోదావరి వరదల సహాయక చర్యలు భేష్ అంటూ యంత్రాంగాన్ని అభినందించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు వరద సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొన్నారని చెప్పారు. 49



పునరావాస కేంద్రాల ద్వారా 5,861 మందికి సహాయం అందించారన్నారు. పూర్తిగా ప్రజలు కోలుకునే వరకు పునరావాస కేంద్రాలు కొనసాగుతాయన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శనలు జరుపుతూ సమర్ధవంతంగా పని చేయాలని ఆదేశించారు. మురుగునీటి నిల్వలున్న ప్రాంతాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. మురుగు నీటి నిల్వలున్న ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి జరుగకుండా అయిల్బాల్స్, టెమాఫాస్ స్ప్రేయింగ్ చేయాలని చెప్పారు. ఫాగింగ్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలిన గ్రామాల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించి వ్యాధులు వ్యాప్తి జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర మందులు స్టాకు ఉంచాలని చెప్పారు. ఆసుపత్రుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. సంక్షేమ హాస్టల్‌ల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. చెరువులు తనిఖీ చేసి పటిష్టతకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చెరువులు అలుగుపోస్తున్నాయని, ఇరిగేషన్ అధికారులు వ్యక్తిగతంగా పరిశీలన చేసి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో ప్రజల జీవనం సాధారణ స్థితికి వచ్చే వరకు వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, వారికి పునరావాసం కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

# ఉప్పరపల్లి రహదారికి మహర్ధశ



(మొదటి పేజీ తరువాయి..)

కాగా చెన్నారావుపేట నుంచి కోనాపురం ఉప్పరపల్లి, సంగెం మండలం మొడ్రాయి, పర్లారిగూడ, ఉప్పరపల్లి వరకు సుమారు 16 కిలో మీటర్ల రోడ్డు మార్గం ఉంది. పలు చోట్ల సింగిల్‌రోడ్డు, ఆపై అడుగడుగున గుంతలతో ప్రయాణం నరకాన్ని తలపించేది. నిత్యం నర్సంపేట డిపో నుండి ఆర్టీసి బస్సు ఉప్పరపల్లి, మచాపురం మీదుగా వరంగల్ నుండి ఇదే మార్గంలో నర్సంపేటకు వస్తుంటుంది. అలాగే పాఠశాల బస్సు ప్రైవేటు వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అధ్వానమైన రోడ్డుపై ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ఎప్పుడు మంజూరి అవుతుందో అని ఎదురు చూశారన్నారు.

**-డబుల్ రోడ్డుకు రూ.32కోట్లు మంజూరి...**

ఈ మార్గంలో రద్దీ అధికంగా ఉండగా ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గతంలో ఈ మార్గంలో గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామిని నెరవేర్చే దిశగా కృషి చేశారు. ఏకంగా డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు చెన్నారావుపేట, ఉప్పరపల్లి, మొండ్రాయి, పర్లారిగూడ గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపుల కాల్వల నిర్మాణం చేయనున్నారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 32 కోట్లు మంజూరి చేసినట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు.

**- ఇప్పటికే మొదలైన రోడ్డు నిర్మాణ పనులు...**

కాగా ఈ మార్గంలో ఇప్పటికే రోడ్డు నిర్మాణ పనులు మొదలయ్యాయి. చెన్నారావుపేట మండల కేంద్రంలో రెండున్నర కిలో మీటర్ల పొడువున నిర్మాణ పనులు చేపట్టారు. గ్రామ పరిధి వరకు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తికాగా మరికొంత రోడ్డును వెడల్పు చేసి కంకర పూర్తయి బీటీ వేసి సిద్ధంగా ఉంచారు. కాగా మిగతా మార్గానికి నిధులు మంజూరి కావడంతో ఆ పనులు సైతం త్వరలోనే ప్రారంభం కానున్నాయి. కాగా ఏళ్ల తరబడిగా ఇబ్బందులు పడ్డ ప్రయాణికులకు ఏకంగా డబుల్‌రోడ్డు మంజూరి అయి పనులు ప్రారంభం కావడంతో ఈ మార్గం గుండా ప్రయాణికులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్‌కు వెళ్లడం ఎంతో సులభం అవుతుందంటున్నారు. పనులు వేగవంతంగా జరుగుతుండటంతో ప్రయాణం సైతం ఎంతో సు:ఖవంతం అవుతుందంటున్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం అటు ప్రయాణికులకు ఈ మార్గంలో అభివృద్ధి సైతం జరుగుతుండగా ఆర్టీసి సైతం గతంలో మాదిరిగానే మెరుగైన సర్వీసును అందించనున్నాయి. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరి కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేసి ఎమ్మెల్యే ఇచ్చిన హామిని నెరవేర్చడం జరిగిందన్నారు.

# కోడిపుంజుల వాగు బ్రిడ్జికి స్మాల్ డ్యామేజ్

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 1:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి కోడిపుంజుల వాగు బ్రిడ్జికి స్మాల్ డ్యామేజీ అయ్యిందని, కేవలం అప్రోచ్ రోడ్డు మాత్రమే దెబ్బతిన్నదని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2010 సంవత్సరంలో నమోదు అయిన వర్షపాతాన్ని పరిగణలోకి తీసుకుని బ్రిడ్జీని డిజైన్ చేసి నిర్మించినట్లు, ఒకే రోజు 278 ఎంఎం వర్షపాతం ఏరియాలో కురవడంతో భారీగా వరద వచ్చిందని దాంతో స్మాల్ డ్యామేజీ బ్రిడ్జీకి జరిగిందన్నారు. అన్ని రకాలుగా ఆలోచించి బ్రిడ్జి నిర్మించినట్లు, చిన్న డ్యామేజీకి ఎంతో నష్టం జరిగినట్లు ఆరోపిస్తున్నారని అన్నారు. నాణ్యత ప్రమాణాతోనే బ్రిడ్జీ నిర్మించామని అన్నారు. ఈ బ్రిడ్జీ నిర్మానానికి రూ.80 లక్షలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు.

# నలుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 1 - ప్రభాతవార్త:**

మండలంలోని అనిశెట్టిపల్లి అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తుల్ని లక్ష్మీదేవిపల్లి పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.25 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉన్నత చదువులు చదివి నేరాల ఊబిలోకి..

**-భార్యను హత్య చేసిన కేసులో భర్త అరెస్ట్ -అదనపు కట్నమే మృత్యురాలి పాలిట శాపం -గతంలో పంచాయతీలు పెట్టించిన ఖానీ మార్పురానీ వైనం**

**-నిజానిజాలను వెల్లడించిన డిఎస్పి రామ్మోహన్ రెడ్డి**



**కాటారం, ఆగష్టు 1, ప్రభాతవార్త**

ఎన్నో ఉన్నత చదువులు చదివారు కానీ తన భార్య విషయంలో వ్యవహార శైలీ మాత్రం మార్పు రాలేదనే చెప్పుకోవచ్చు. వివరాల్లోకి వెళితే..కాటారం మండలకేంద్రానికి చెందిన చింతకింది రాజేశ్వరి కూతురును కాటారం మండలం ఒడిపిలవంచకు చెందిన చిగురు గణేష్కు ఇచ్చి గత ఏడు సంవత్సరాల క్రితం వివాహం చేశారు. కాగా వీరు ఇరువురి దాంపత్య జీవితం కొన్నాళ్లు ఒడిదుడుకుల మధ్య జరుగగా వీరికి కుమారుడు, కూతురు జన్మించారు. కానీ వీరి సంసారంలో ఎన్నటికీని వివాదస్పద సంఘటనల నేపథ్యంలో స్థానిక కులస్థులు పలుమార్లు పంచాయతీలు పెట్టించి భార్యభర్తల మధ్య సమస్య సద్దుమనిగించారు. అయినను కూడా తన ప్రవర్తనలో కూడా మార్పు రాలేకపోగా ఇటీవలే మృతురాలు చిగురు సంధ్య తన అత్తగారి ఇంటికి తల్లి ఇంటికి వద్ద నుండి చేరింది. ఈనేపథ్యంలో గణేష్ ఇంటికి సంసారం నిమిత్తం వచ్చిన సంధ్యను ఏదో రూటుమార్చి గణేష్ తన భార్య అయిన సంధ్యను మాటువేసి రాత్రి వేళలో జరిగిన పరస్పర గొడవలో ఒక కట్టెతో తనపై దాడి చేసినట్లు తెలిపారు. కాగా హత్యగావించబడిన సంధ్య మరణించలేదని దగ్గరిలోని రోకలిబండతో నిందితుడు గణేష్ కొట్టసాగడంతో పాటు చనిపోలేదని భావించిన నిందితుడు గణేష్ దగ్గరలోని నేలపై కొట్టి మృత్యు ఒడిలోకి చేరుకునేలోగా చేశాడని చెప్పారు. చిగురు గణేష్ సంధ్య విషయంలో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్థానిక పెద్దమనుషులు అనేకసార్లు పలు పంచాయతీలు పెట్టించారని అయినను కానీ వీరి వ్యవహార శైలీలో మార్పురాలేదని పోలీసులు తెలిపారు. దీంతో వారిని రిమాండ్కు తరలించడం జరుగుతుందని వారు వెల్లడించారు. వారితో పాటు కాటారం ఎస్ఐ ఎం.అభినవ్, ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం



**చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. న్యాయపరమైన డిమాండ్ల కోసం వారు చేపట్టిన సమ్మె నిరంతరం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు 11వ పిఆర్సి ప్రకారం రూ.19వేలు చెల్లించాలన్నారు. అలాగే ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కంచె దూడయ్య, ఉపాధ్యక్షుడు గర్నెపెల్లి రాజు, ప్రధాన కార్యదర్శి కుసుమ సురేష్, సహాయ కార్యదర్శి ఎండి.పాషా, రాజు, పంతులు, కళ్యాణ్బాబు, ఉపేందర్, పూల్సింగ్, స్వరూప, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం



**దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవమును పురస్కరించుకొని టీఏడీయూ రాష్ట్ర అడ్వయిజరీ బోర్డు మెంబర్ శానబోయిన రాజ్కుమార్ మండల గౌరవ సలహాదారు విద్యాసాగర్లు గిర్నిబావి అడ్డాలో జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాభోయే రోజుల్లో ఆటో కార్మికులకు మంచి రోజు రాభోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ వెయ్యి కోట్ల కార్పొరేషన్ ఏర్పాటు దిశగా పెద్ది సుదర్శన్రెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుగ్గొండి ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ డ్రైవర్స్ అందరు కూడ సత్పవర్తన కలిగి ఉండి ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ఏ చైర్మన్ గుడివెల్లి శ్రీనివాస్రెడ్డి, వైస్ చైర్మన్ సింగతి కార్తిక్, బుసాని రమేష్, పొగాకు బాలకృష్ణ, టీఏడీయూ మండల అధ్యక్షులు నరసింహ, రాములు, దుగ్గొండి అడ్డా అధ్యక్షులు బూరరామకృష్ణ, పోనకల్ అడ్డా రహీమ్, నాచినపల్లి అడ్డా సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ ఆడుతూ నిరసన తెలిపిన గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు

**నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**



నిరవధిక సమ్మె 27వ రోజు గ్రామ పంచాయతీ కార్మికులు కబడ్డీ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూక్య నరేష్ మాట్లాడుతూ చాలిచాలని జీతాలతో గ్రామ పంచాయతీ కార్మి కులు సతమతవుతున్నారని కనీస వేతనాలు అమలు చేసి గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈదునూరి సాయిలు, వీరస్వామి, శ్రీనివాస్, పాషా, గుజ్జల శివరాజు, సతీష్, కృష్ణరామ్, నర్సమ్మ, సవిత, కళ ఉపేంద్ర, ఏకలక్ష్మి నాగమ్మ లచ్చుమ్మ సుజాత, రమ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలను సంరక్షించాలి



**నెక్కొండ, ఆగస్టు 1, ప్రభాతవార్త**

పర్యావరణాన్ని రక్షించే మొక్కలను ప్రతి ఒక్కరు నాటడమే కాకుండా ప్రతి రోజు తమ బాధ్యతగా సంరక్షించాలని ఎంపిడివో ప్రవీణ్ అన్నారు. మంగళవారం నెక్కొండ పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని సర్పంచ్ యమున రంజిత్రెడ్డిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలంటే మొక్కలను నాటాలన్నారు. పర్యావరణాన్ని కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో జాకబ్, సెక్రటరరీ సదానందం, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపసర్పంచ్ వీరభద్రం, వార్డు మెంబర్ తోట సాంబయ్య, బండారి చిన్న దిలీప్, టీఏలు, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో వ్యక్తి మృతి



**ఖానాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని బాలుతండాలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇదే తండాకు చెందిన గుగులోతు రాము పొలం పనుల నిమిత్తం ఉదయాన్నే పొలం వద్దకు వెళ్లాడని మోటర్ను ఆన్చేసే క్రమంలో ప్రమాదవశాత్తు షాక్తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి కుమారుడు, కూతురితో పాటు భార్య జ్యోతిలు ఉన్నారు. మృతుని భార్య జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎంపిపి వేములపల్లి ప్రకాష్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీను సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## తాటివనంలో తాటిచెట్లు ధ్వంసం

**సీరోలు, ఆగస్టు01, ప్రభాతవార్త**



మండలంలోని తాళ్లసంకీస గ్రామంలో గుర్తుతెలియని దుండగులు సుమారు 150తాటిచెట్లను ధ్వంసం చేసినట్లు గ్రామానికి చెందిన గౌడకులస్థులు తెలిపారు. మంగళ వారం సంబందిత తాటివనంలో గౌడ కులస్థులు ఆందోళన చెపట్టారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు సంఘాటన స్థలానికి చేరుకొని పూర్తి విచారణ చేపట్టి బాధ్యులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

## కడెం వీరులకి సన్మానం చేసిన వినోద్ నాయక్

**కడెం, ప్రభాతవార్త :**

ఇటీవల వరదలకి కడెం డ్యామ్ పై నుంచి వరదనీరు ప్రవహించిన పరిస్థితిలో స్థానిక యువత ఎంతో ధైర్యం ప్రదర్శించి డ్యామ్గేట్లు తీసి కాపాడిన కడెం యువతకి ఏఐసిసి రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం చేతులేత్తేసిన స్థానిక యువత డ్యామ్ని మేమే కాపాడుకుంటాం అని ఎంతో ధైర్యంతో గేట్లని పైకెత్తి ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వీళ్లకి సన్మానం చేసుకొనే అదృష్టం రావడం ఎంతో ఆనందంగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకుని కడెం డ్యామ్పైన దృష్టి పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, ముస్కు రాజు, సలీం మహమ్మద్, వాజిద్, భూషణం, రఫిక్, బబ్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా జగన్రెడ్డి

**కడెం, ప్రభాతవార్త :**

కాంగ్రెస్ పార్టీ కడెం మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షులుగా ధర్మాజీపేట్ గ్రామానికి చెందిన ఎర్ర జగన్ రెడ్డికి నిర్మల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డిలు కలిసి కడెం కాంగ్రెస్ నేతల సమక్షంలో నియామకపత్రంని జగన్ రెడ్డికి అందజేశారు. అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నికయిన జగన్రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవికి సహకరించిన కడెం కాంగ్రెస్ నాయకులకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీని తనవంతుగా బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షులు బబ్లు కడెం అధ్యక్షులు రహీమ్, నాయకులు యాదగిరి జి.కుమార్, బ్రహ్మాచారి, రాజన్న, దాదా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై దృష్టి సారించండి

**- ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్**

**ముధోల్, ప్రభాతవార్త :**

గ్రామాల్లో పారిశుద్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులను మండల ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ ఆదేశించారు. మంగళవారం ముధోల్ మండలంలోని చించాల, వెంకటాపూర్లో పారిశుద్యం పనులను పరిశీలించారు. ఈసందర్భంగా నీటి తొట్టెలో బ్లీచింగ్ పౌడర్ స్ప్రే చేసి నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు.

# భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్**



ఇంద్రవెల్లి, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో టీపీసీసీ పిలుపు మేరకు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వందకు పైగా మంది చనిపోయిన ప్రభుత్వం కనీసం వారి కుటుంబాలకు సంతాపం ప్రకటించకపోవడం దారుణమన్నారు. గత ఏడాది నుంచి రైతు రుణమాఫీ కాలేదన్నారు. రైతుల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకొనే రాష్ట్ర ప్రభుత్వం వేల ఎకరాల పంట నష్టం జరిగిన స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనక తులసిరాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమాసే వెంకటరావు, మాజీ సర్పంచ్ మెస్రం నాగనాథ్, సేవాదల్ మండల అధ్యక్షుడు చాహకటి మానిక్‌రావు, నాయకులు గాయక్వాడ్ భగవాన్, సోన్‌కాంబ్లే, జితేందర్ సోన్ కాంబ్లే ప్రకాష్ పాల్గొన్నారు.

## కనక లక్కేరావ్ మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు

**-బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు**



ఉట్నూర్, ప్రభాతవార్త: కనక లక్కేరావు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మంగళవారం కనక లక్కేరావు మరణించగా విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు లక్కేరావు స్వగ్రామమైన తుమ్మగూడ వెళ్లి ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గుడిహత్నూర్ మండల కన్వీనర్ కరాడన బ్రహ్మానంద్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజాద్, మర్సుకోల తిరుపతి పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎంపీపీ



బోథ్, ప్రభాతవార్త: మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి హరీశ్‌రావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే నూతన మండలంగా ఏర్పడ్డ సొనాలకు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- డాక్టర్ నయనత**



జైనథ్, ప్రభాతవార్త: ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ నయనతా అన్నారు. మంగళవారం మండలంలోని బాలాపూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భిణులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలాపూర్ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎంలు, జీఎల్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బేల ఎస్సైను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు



బేల, ప్రభాతవార్త: మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాధికను మంగళవారం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు కలిశారు. అనంతరం ఎస్సైకు ప్రత్యేక చిత్రపటాన్ని బహూకరించారు. ఈసందర్భంగా ఎస్సైతో కలిసి ఎస్సై దిగిన ప్రత్యేక ఫొటోతో పాటు శాలువాతో సత్కరించి స్వీట్‌ను ఆమెకు తినిపించారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రూప్‌రావు, బేల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు విఠల్ దావుతాడే, యూత్ కాంగ్రెస్ డిస్ట్రిక్ జనరల్ సెక్రటరీ ఎండల అఖిల్, యూత్ కాంగ్రెస్ బేల మండల వైస్ ప్రెసిడెంట్ విపిక్ టక్రే, యూత్ కాంగ్రెస్ బేల మండల ఎస్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బాపురావు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు మద్దతుగా నరేష్‌యాదవ్



బోథ్, ప్రభాతవార్త: బోథ్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని 16 రోజులుగా చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలకు మద్దతుగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సభ్యులు నియోజక వర్గ నాయకుడు నరేష్ యాదవ్ తమ సంపూర్ణ మద్దతు ఎల్లవేళలా ఉంటుందని ప్రకటించారు. వీరితో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేష్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంబరాలు

**-కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



ఆదిలాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ సమయంలో నిర్వహించిన సకల జనుల సమ్మెలో ఆర్టీసీ ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించారని, వారి ఆకాంక్షలకు తగ్గట్టుగానే ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం హర్షణీయమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసూతన ఉద్యోగులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న పాల్గొని ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్, డీఎం కల్పన, నాయకులు సాజిదోద్దీన్, గంగారెడ్డి, పండ్ల శ్రీను, రాంకుమార్ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన గండ్రత్ సుజాత



ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఆదిలాబాద్‌రూరల్ మండలంలో భారీ వర్షాలతో బుర్నూర్ గ్రామంలో పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లను, పంటపొలాలను అలాగే యాపల్‌గూడ, అంకోలి గ్రామాలలోని పంటలను మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత సందర్శించారు. వర్షంతో పంట సర్వం కోల్పోయిన రైతు తన పంటను చూపిసూతన ఏడుస్తూ బాధను సుజాతకి చెప్పుకున్నారు. ఆమె వెంట కిష్టయ్య, ఆరె పోచన్న, ఆనంద్, నర్సింగ్, సురేష్, కన్య, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్

**-ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్**



ఉట్నూర్, ప్రభాతవార్త: ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త తెలిపిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు ఆర్టీసీ సిబ్బంది తరపున ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్‌ని ఉట్నూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపో వద్ద వారిని ఆహ్వానించి ఆర్టీసీ సిబ్బందిల తరపున స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, సిద్దం రాజేశ్వర్, మూర్తి, దావుల రమేశ్, ప్రభాష్‌నాయక్, ఉట్నూర్ ఆర్టీసీ డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## సుందరగిరిలో వైద్య శిబిరం

జైనథ్, ప్రభాతవార్త: మండలంలోని సుందరగిరి గ్రామంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. డ్రై డే ఆక్టివిటీస్ చేశారు. గ్రామంలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రైమరీ స్కూల్ విజిట్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, హెచ్ఈఓ అనిత, ఏఎన్ఎం అనసూయ, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.




# దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 20 వేల నష్టపరిహారం చెల్లించాలి



**-రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ**

ప్రభాతవార్త-హన్మకొండ: భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.20 వేలు నష్ట పరిహారం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం జిల్లా తృతీయ మహాసభ హనుమకొండ బాలసముద్రంలో జిల్లా కార్యాలయంలో కొంగల రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన లక్షలాది ఎకరాలను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని, దెబ్బతిన్న ఇళ్ల స్థానంలో నూతనంగా ఇల్లు నిర్మించాలని ఇతర ఆస్తులు నష్టపోయిన వాటిని కూడా పరిగణలోకి తీసుకొని పరిహారం ఇచ్చి రైతాంగాన్ని, నిరుపేద ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, మంద సదాలక్ష్మి, ఊట్కూరు రాములు, మెట్టు శ్యామ్‌సుందర్ రెడ్డి, ఓదెలు, మునగాల భిక్షపతి, కొట్టెపాక రవి, రెంటాల దేవా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సుచరిత పాల్‌కు సన్మానం



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త : కేయూ వసతి గృహ అదనపు సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్‌ఎం విభాగ ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ సుచరిత పాల్‌ను విశ్వవిద్యాలయ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్‌ఎం విభాగ అధిపతి ఆచార్య టి.యాదగిరి రావు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి.శ్రీనివాసరావు, బీసీసెల్ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ శాలువ, జ్ఞాపిక పుష్పగుచ్చంతో సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ బి.ఉమాశంకర్ పాల్గొన్నారు.

## కేయూ డిగ్రీ పరీక్షల తేదీలు రీషెడ్యూల్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు, సెలవులు ప్రకటించిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ పరిధిలో జూలై 26,27తేదీల్లో వాయిదా పడిన డిగ్రీ పరీక్షల షెడ్యూల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం.తిరుమలదేవి నేడు విడుదల చేశారు. 26జూలైన వాయిదా పడినట్లు పరీక్షలు ఆగస్టు 4వ తేదీ, జూలై 27వ తేదీన వాయిదా పడిన పరీక్షలు ఆగస్టు 5న జరుగుతాయని స్పష్టంచేశారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని తెలిపారు.

## 16వ తేదీ వరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ డిగ్రీ అండ్ పీజీ ప్రవేశానికి గడువు పెంపు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త : డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యాసంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 16వరకు పొడిగించినట్లు ఓపెన్ యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హన్మకొండ నందున్న వరంగల్ రీజియన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల మన్మకొండలో మాత్రమే వివిధ పీజీ కోర్సులు, ఆర్ట్స్, సైన్స్ సబ్జెక్టులు, వివిధ సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, డిగ్రీ ఆర్ట్స్, సైన్స్ కోర్సులు కేడీసీ డిగ్రీ కళాశాల హన్మకొండ, సీకెఎం డిగ్రీ కళాశాల వరంగల్, ములుగు, పరకాల, జనగామ, నర్సంపేట, మహబూబాబాద్, తొర్రూరు, భూపాలపల్లి, ఏటూరునాగారం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్నవని, ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఇంటర్, నేషనల్ ఓపెన్‌స్కూల్ సొసైటీ ద్వారా ఇంటర్‌వ ఉత్తీర్ణ చేసిన వారు. పాలిటెక్నిక్, ఐటీఐ కోర్సులలో పాసైన విద్యార్థులు నేరుగా డిగ్రీ కోర్సులలో అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో చదువ వచ్చునని తెలుపుతూ పాత వరంగల్ పరిసర ప్రాంతాలలో ఇంటర్ తత్సమాన అర్హత కలిగినవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పీజీ ద్వితీయ, డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులు కోర్సు ఫీజుకూడా ఈనెల 16లోగా చెల్లించుకోవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు 9908089168 / 7382929621 నంబర్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే నియోజకవర్గ అభివృద్ధి



**కార్యకర్తలే పార్టీకి బలం: ఎమ్మెల్యే పెద్ది**

నల్లబెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త నర్సంపేట నియోజకవర్గం 90 శాతం అభివృద్ధి చెందింది బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అని రాబోయే ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తల భలమే కీలకమని ముఖ్యమంత్రి కేసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే మన అందరి బాధ్యత అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా 90 రోజులు అత్యంత కీలకంగా పనిచేయాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు ఉన్నారన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో జరిగిన అభివృద్ధిని జరగాల్సిన అభివృద్ధి నివేదికలను తయారు చేసుకోవాలన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కొరకు అద్భుతంగా కృషి చేస్తున్న ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పార్టీ భలోపేతానికి కార్యకర్తలందరు ఐక్యమత్యంతో కృషి చేసి ప్రతిపక్షాలకు నర్సంపేటలో చోటులేదని గతంతో పోలిస్తే మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఒకప్పుడు పట్టింపే లేని పల్లెలు నేడు ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో పచ్చదనం పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలకు అసత్య ప్రచారాలకు ఎక్కడ కృంగి పోకుండా మనం చేసిన ప్రగతిని చూపుతూ వారికి సమాధానం చెప్పాలని ఆయన పేర్కొన్నారు. రామప్ప, పాఖాల ప్రాజెక్టు, రామప్ప రంగాయ చెరువు ప్రాజెక్టు కావాల్సినన్ని గురుకుల పాఠశాలలు మంజూరు, పోడు భూములకు పట్టాలులాంటివి చరిత్రలో ఎప్పటికి నిలిచి పోయేవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత, శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, క్లస్టర్ ఇంచార్జులు, సర్పంచ్‌లు ఎంపిటిసిలు, గ్రామ కమిటీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## మామునూరు ఎయిర్ పోర్టును పునరుద్ధరించాలి



ప్రభాతవార్త-హన్మకొండ: వరంగల్ అభివృద్ధికి మామునూర్ ఎయిర్ పోర్టును పునరుద్ధరించటానికి 253 ఎకరాల భూమి కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించటాన్ని స్వాగతిస్తున్నామని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు తెలియజేసినారు. మంగళవారం సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ నగరాలలో ఉడాన్ పథకం ద్వారా ఎయిర్ పోర్టులని అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మామునూరు ఎయిర్‌పోర్ట్ పునరుద్ధరణకి మోక్షం కలగలేదు కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు కావలసిన భూమిని సేకరించడానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సత్వరమే ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు కావలిసిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసినారు. ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ వలన వరంగల్‌లో ఐటీ పరిశ్రమలు తయారీ పరిశ్రమలు అభివృద్ధి చెందటానికి దోహదపడడమే కాదు తద్వారా ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అభిప్రాయ బడినారు. నియో మెట్రో రైల్ నిర్మాణం ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణ ద్వారా వరంగల్ నగరం యొక్క అభివృద్ధి వేగవంతమవుతుందని అభిప్రాయపడినారు.

## ఆపదలో అండగా ఆరె సంక్షేమ సంఘం

**-మానవత్వం చాటుకున్న ఆరె సంక్షేమ సంఘం**



ప్రభాతవార్త-హన్మకొండ: ఇటీవల కురిసిన అతి భారీ వర్షాల వల్ల భూపాలపల్లి జిల్లాలోని మోరంచ వాగు మహోగ్ర రూపం దాల్చింది. చరిత్రలో ఎన్నడూ లేనంత వరద పోటెత్తడంతో పరిసర గ్రామమైన మోరంచ పల్లె తన అస్తిత్వాన్ని కోల్పోయింది. ఈ క్రమంలో మోరంచ పల్లె వాసుల ఈ కష్టకాల పరిస్థితులను వ్యధాభరితమైన దీన స్థితిని తెలుసుకొని చలించి పోయిన ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కమిటీ మోరంచ పల్లె గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ సర్పంచ్ లకిదే కమల వెంకటేశ్వర్లు సమక్షంలో సుమారు 35 ఆరె కుల బంధవుల కుటుంబాలకు నిత్యావసర వస్తువులైన బియ్యం ఇతర సామగ్రి అందించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగె శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్ర కిషన్ రావు, జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి కండె రావు, పేర్వాల లింగమూర్తి, వాడికరే బాబురావు, సుకినే సుధాకర్, భాస్కర్, రాజేశ్వర్‌రావు, కిషన్ రావు, లక్ష్మణ్ రావు, శ్రీనివాస్, దీపక్, రాజు, రాకేష్ తదితరులు కుల బంధువు పాల్గొన్నారు.

## కేయూ బీఈడీ, బీటెక్, బీఫామ్, ఫామ్‌డి, ఎంసీఏ పరీక్షల తేదీలు రీషెడ్యూల్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 1 ప్రభాతవార్త : కేయూ పరిధిలో జరగనున్న బీఈడీ, బీటెక్, బీఫాం, ఫామ్‌డి, ఎంసీఏ పరీక్షల రీషెడ్యూల్డ్ తేదీలను యూనివర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. బీఈడీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 3,4,5,8,9తేదీలలో, బీటెక్ పరీక్షలు ఆగస్టు 4,5,7,8తేదీలలో బీఫార్మసీ, ఫార్మ్ డి పరీక్షలు ఆగస్టు 4,5,7,8,11,12,14,16,17,18 తేదీలలో, ఎంసీఏ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 9,11,16,18తేదీలలో జరుగుతాయని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్.రాధిక తెలిపారు. మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని వారు కోరారు.

# ఆటో కార్మికులకు కార్మిక బీమా వర్తింపచేస్తాం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

ఆటో కార్మికులకు కార్మిక బీమా వర్తింపచేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆగస్టు 1 ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలో నవతెలంగాణ ఆటో యూనియన్(బిఆర్టియు అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు వైద్య పరమైన సేవలు ఎలా అందుతున్నాయో అలాగే అసంఘటిత రంగ కార్మికులు అయినా ఆటో కార్మికులకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే కార్మిక భీమాను వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నర్సంపేట దినదిన అభివృద్ధి జరుగుతుందని మున్సిపాలిటీ పరిధిలో ఆటో కార్మికులు అడ్డ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని త్వరలోనే పోలీస్, మున్సిపల్, కార్మిక శాఖల ఆధ్వర్యంలో ఉమ్మడి మీటింగ్ పెట్టి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నవ తెలంగాణ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, హమాలి యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్లూరి లక్ష్మీనారాయణ, భవన నార్మిణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలడుగుల రమేష్, బస్టాండ్ అడ్డా అధ్యక్షుడు రాజు, మాధన్నపేట రోడ్డు అడ్డా అధ్యక్షుడు నరసయ్య, నాయకులు దేవులపల్లి గణేష్, పెండ వెంకటేశ్వర్లు, అశోక్, కరుణాకర్, ప్రేమ్, సాయి, ప్రవీణ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితికి మారు పేరు రేవూరి

నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి నీతికి నిజాయితీగా మారు పేరుగా నిలిచాడని ఈ విషయం నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరికి తెలుసని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేను శ్రీనివాస్ నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపెల్లి నర్సింహరాములు, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్‌లు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలనే డిమాండ్‌తో రేవూరి ప్రకాష్‌రెడ్డి పట్టణంలో ఆదివారం నిరసన కార్యక్రమం చేపట్టిన విషయం అందరికి విధితమే. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యేల మాధవరెడ్డిల పనితీరుతో పాటు తన పనితీరును బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరగా ఇట్టి అంశాన్ని కాంగ్రెస్ నాయకులు అపార్థం చేసుకొని



మాధవరెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించారనే అక్కసుతో స్థానిక కాంగ్రెస్ నాయకులు రేవూరిని విమర్శించడం సరికాదన్నారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసని రాబోయే ఎన్నికల్లో ఎవరిని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. మాధవరెడ్డి ఎమ్మెల్యేగా నాణ్యత లేని కాంట్రాక్టు పనులు చేసి ప్రజా ధనాన్ని దోచుకున్నది నిజం కాదా ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అక్రమంగా ఆస్తులు సంపాదించింది నిజం కాదా అని ప్రశ్నించారు. నిజాలు తెలుసుకోకుండా ప్రకాష్‌రెడ్డి మాటలను వక్రీకరించి ప్రకటనలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికే రేవూరి ప్రకాష్‌రెడ్డి పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. రైల్వే కాంట్రాక్టు పనుల కోసమే బిజెపిలో చేరానని మాట్లాడటం విడ్డూరంగా ఉందని 1994 రాజకీయ రంగ ప్రవేశం కంటే ముందే రేవూరి తన తండ్రితో పాటు రైల్వే కాంట్రాక్టు పనులు చేసేది ప్రజలందరికి తెలుసన్నారు. వచ్చే ఎన్నికలలో నర్సంపేట నియోజకవర్గంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కాంగ్రెస్ తమ పార్టీకి పోటీ కాదని అన్నారు. ఎవరు అక్రమంగా సంపాదించారో తెలుసుకోవాలంటే అందుకు తమ పార్టీ తేల్చుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలే తప్ప లేనివి సృష్టించి అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ సమావేశంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వంజాల రాము, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు సన్ని, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, సీనియర్ నాయకులు పృధ్విరాజ్, రమేష్, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



ఖానాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త

బ్లాక్ అధ్యక్షులు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకులు చేరినారు. మంగళవారం ఖానాపురం మండలం కొత్తూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవలంభిస్తున్న విధివిధానాలు నచ్చక, బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో 13 కుటుంబాలు స్వచ్ఛందంగా చేరినారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన దుడ్డ విజేందర్, బైటి కుమారస్వామి, నాంచారి మల్లయ్య, జాటోతు రాజు, కడారి కుమారస్వామి, మేడిపల్లి రవి, మేడిపల్లి రాకేష్, మేడిపల్లి సాంబయ్య, మేడిపల్లి శంకర్, తేలు రాజు, బైటి కోటి, గోవిందు పెద్ద రవి, గోవిందు చిన్న రవి, పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వేములపల్లి వెంకటప్రసాద్ రావు, మండల ప్రసాద్ రావు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు వల్లె శ్రీనివాస్, సీనియర్ నాయకులు పరుచూరి రత్నాకర్ రావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె ముస్తఫా, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శాఖమూరి ముఖేష్, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు వల్నాటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలగందుల రాజు, రాగంపేట ఉపసర్పంచ్ మీసం రాజేందర్, ఖానాపురం వార్డు సభ్యుడు కందుల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ కందకట్ల కుమారస్వామి, వల్లె రవి, కొర్రె రాములు, వార్డు సభ్యులు అజ్మీర రాజు, జెరిపోతుల అజయ్, ఆరే సంపత్, జంగిలి రాజకుమార్, రాగంపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, బైరబోయిన సంతోషలతో పాలు పలువురు పాల్గొన్నారు.

## ముర్రుపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



ముర్రుపాల ద్వారానే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏసీడీపీవో విద్య అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని తిమ్మ రాయిని పహాడ్, పాపయ్యపేట గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల్లో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసనతో పాటు అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిడిపివో మాట్లాడుతూ తల్లి ప్రసవం కాగానే తొలిసారిగా ఇచ్చే పాలను వృధా చేయకూడదన్నారు. వాటిని చిన్నారులకు అందించడం ద్వారా ఎంతో వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. అలాగే ఆరు నెలల వరకు చిన్నారులకు తల్లిపాలే అందివ్వాలన్నారు. ఆ తర్వాతనే వారికి అన్నప్రాసనతో ఇతర పౌష్ఠికాహారాన్ని అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి, సూపర్‌వైజర్ మంజుల, అంగన్‌వాడి టీచర్లు పుష్ప, కవిత, సుజాత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఎస్ఐని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



నర్సంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

నర్సంపేట రూరల్ నూతన ఎస్ఐ చరణ్‌రాజ్‌ని నర్సంపేట బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు మచ్చిక రాజుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనతో పాటు నర్సంపేట సోషల్ మీడియా ఇంచార్జి బగ్గి రాజు ఉన్నారు.

# నర్సంపేట వార్త

## పలు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విరివిగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు హరితహారం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో భారతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలే దోహద పడుతాయన్నారు. నాటడమే కాక వాటి సంరక్షణపై దృష్టి పెట్టాలన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో సైతం పంచాయతీ కార్యదర్శులు హరితహారాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దయాకర్, ఎంపివో శ్రీధర్‌రాజు, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, జూనియర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, సారంగం, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

**-ఆర్టీసీ కార్మికులు పాలాభిషేకం**

నర్సంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తూ మంగళవారం నర్సంపేట ఆర్టీసీ డిపోలో ఉద్యోగులతో కలిసి బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ, మున్సిపల్ చైర్మన్ గుంటి రజినీకిషన్ మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆర్టీసీ కార్మికులు కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు కూడా అమరులయ్యారని వారి త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములో 43 వేల పైగా ఉన్న ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కౌన్సిలర్లు శీలం రాంబాబు, ఎండి పాషా, బోడ గోలినాయక్, గంద రజిత చంద్రమౌళి, దేవోజు తిరుమల సదానందం, టీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు రావుల సతీష్, చుక్క అనిల్, మంద ప్రసాద్, నాగిరెడ్డి, దోనాల రవి, మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే ఇర్ఫాన్, ఆర్టీసీ కార్మికులు వేముల రవి, వెంకన్న, అశోక్ రెడ్డి, బత్తిని రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రఘునయ్య, వేణు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో ఘనంగా ఆటోడ్రైవర్స్‌డే

చెన్నారావుపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి, బండారి సత్యం, ఆటో యూనియన్ అధ్యక్షుడు బుర్ర బిక్షపతిలు కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వైనాల రాజేష్, జంగిలి సదయ్య, కందిక శేఖర్, నాంపల్లి సంపత్, దుడ్డె శోభన్‌గౌడ్, వంగపండ్ల రాజు, సిద్ద ఉపేందర్, కంప సారయ్య, సుంకరి రాంప్రసాద్, అనిల్, భాస్కర్, వల్ల ఉప్పలయ్య, వనపర్తి బిక్షపతి, కుసుమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ అంకిత్

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
కొండాయి, మల్యాల గ్రామాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ముంపుకి గురైనటువంటి కుటుంబాలను ఏటూరునాగారం పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్‌ను, గిరిజన భవన్ నందు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కొండాయి, మల్యాల గ్రామాల భారీ వర్షాలు, వరదల కారణంగా ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు తక్షణ సాయంగా ఐటీడీఏ ద్వారా కిట్‌ల పంపిణీకి హాజరయ్యారు. కిట్‌లో ఒక బ్లాంకెట్, ఒక బెడ్ షీట్, ఒక టవల్, రెండు చీరలు, రెండు టీ షర్టు, రెండు లోయారు, రెండు ప్లేట్లు, రెండు గ్లాసులు ఉన్నాయి. మొత్తం 120 కిట్లను ప్రాజెక్టు అధికారి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ.. పునరావాస కేంద్రాలలో భోజన వసతులను సక్రమంగా అందేలాగా చూడాలని ఏటీడీఓ దేశిరామ్‌ను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఏటీడీఓ తెలియజేయాలని సూచించారు. శానిటేషన్ వర్క్స్ ఎప్పటికప్పుడు సరిగా ఉండేలాగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ములుగు జె.వసంతరావు, సహాయ ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ పోచం,



డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ వెల్ఫేర్ ఎం.రాజ్‌కుమార్, గణాంక అధికారి దేశిరామ్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ కొండల రావు, జేడీఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరద ఉధృతికి కోళ్లఫామ్‌లు నేలమట్టం

**-సుమారు 45 లక్షలకు పైగా ఆస్తి నష్టం**

**-దిక్కుతోచని స్థితిలో ఫామ్ యజమానులు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలోని పసర గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా వచ్చిన వరద ఉధృతిలో పసర నాగారం గ్రామంలో దుబాసి సాంబయ్యకు చెందిన రెండు కోళ్ల ఫారం షెడ్లు సుమారు 11వేల కోళ్ల కెపాసిటీ గలవి. వరద ఉధృతికి నీలమట్టం అవడమే కాకుండా షెడ్లలో లోపల పెంచుతున్న రెండు కేజిల పైన ఏడువేల



కోళ్లకుపైగా జలసమాది అయినాయి. గతంలో కూడ వరదతాకిడికి గురికావడంతో నష్టపోయిన యజమానులు అప్పులపాలు అయ్యారు. తిరిగి వారు పుంజుకునే క్రమంలో కోళ్ల ఫామ్‌లు పూర్తిగా ధ్వంసం కావడంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితులలో వ్యాపారం కోసం తెచ్చిన బాకీ డబ్బులు ఎలా తీర్చాలో తెలియక అప్పుల వారికి ఏం సమాధానం చెప్పాలో అర్థంకాని దయనీయ పరిస్థితులలో ఉన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం ద్వారా జరిగిన నష్టానికి ఆర్థిక సహాయం అందించాలని అధికారులను వేడుకుంటున్నారు. స్థానిక ప్రజలు సైతం వారి కుటుంబం కొలుకోని విధంగా దెబ్బతిందని ప్రభుత్వ అధికారులు సాధ్యమైనంత త్వరగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేలా సహకరించాలని ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# వరద బాధితులకు అండగా సీతక్క

**-రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ**

**-ఎమ్మెల్యే దనసరి సీతక్క**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మంగళవారం గోవిందరావుపేట మండల కేంద్రంలో అకాల వర్షాల వలన దయ్యాల వాగు వరద ఉధృతికి నీట మునిగిన ఇండ్లకు, ఇండ్లు కూలిపోయి సర్వస్వం కోల్పోయిన వరద బాధితుకలు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సభ్యుల సమాయ సహకారాలతో ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క 300 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే వరదల వల్ల నష్టపోయి ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రతి ఒక్కరిక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఫాం హౌస్ నందు ఉంటు కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. అలాగే భారీ వర్షాలు ఉన్నాయని, వాతావరణ శాఖ వారు ముందుగా హెచ్చరించిన కూడా ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షముగా కారకులయ్యారని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్న అని, కానీ మీరు మాత్రం కనీసంగా వరదల గురించి మాట్లాడకుండా ఉండడం విడ్డూరంగా ఉందని, వరదల్లో చిక్కుకుని మృతి చెందిన కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు రూ.లక్ష సహాయం, నీట మునిగిన ఇండ్లకు రూ.లక్ష సహాయం అందించాలని, అలాగే వదరల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి రూ.30వేలు తక్షణ సహాయం అందించానలి సీఎం కేసీఆర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, మండల ఇంచార్జి కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సహాకర సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సహాకార సంఘ పాలకవరగన సభ్యులు జెట్టి సోమయ్య, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, జంపాల చంద్రశేఖర్, గోపిదాసు, రజిత తదితరులు పాల్గొన్నారు.

# గొత్తికొయా గూడేలను సందర్శించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్



**ములుగు క్రైమ్ ప్రభాతవార్త:**
గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో అతలాకు తలమైన ములుగు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలైన గోవిందరావుపేట మండలం, తాడ్వాయి మండలంలోని పలు గ్రామాలలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పర్యటించారు. వరద ముంపుకి గురైన గొత్తికొయా గూడేలతోపాటు పసరా గ్రామంలో గల ప్రాజెక్ట్ నగర్, ఊరట్టం మేడారం, ఏటూరునాగారం, చలపక, ఎలిశెట్టిపల్లి, జపంనవాగు, గుండ్లవాగు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. వరదలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్షణ చర్యలపై సమీప ప్రజలకు అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వరదల ద్వారా నష్టపోయిన కుటుంబాలకు దుప్పట్లు, దోమ తెరలు, బియ్యం, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. వరద ప్రభావితం ప్రాంతాల్లో ప్రజలు తమకు సహాయం చేయవలసిందిగా ఎస్పీని అభ్యర్థించగా పోలీస్ శాఖ ద్వారా అయ్యే ప్రతి పనికి సమాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏటూరునాగారం సిరిశెట్టి సంకీర్త్, సిఐ వస్రా శంకర్, ఎస్ఐ తాడ్వాయి ఓంకార్, ఎస్ఐ ఏటూరునాగారం కృష్ణప్రసాద్, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

# 160 వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
కొండాయి, మల్యాల వరద ముంపుకు గురైన 160 కుటుంబాలకు కెనరా బ్యాంక్ వారి తరపున కొన్ని నిత్యవసర వస్తువులు పంచడం జరిగింది. ఈ కార్యక్రమలో కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ వరంగల్ 2, రీజినల్ మేనేజర్ కెవస్ మాధవి, డివిజనల్ మేనేజర్ రిషి సౌరభ్, ఆకులవారి ఘనపూర్ మేనేజర్ భూక్య వీరు, ఆఫీసర్ జి.ప్రియాంక, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సాయం అందజేసిన బీఆర్‌ఎస్ నాయకులు



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని పాగా అంకుల్ ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా దశ దిన కార్యక్రమానికి కావాల్సిన 50 కేజీల బియ్యాన్ని బీఆర్‌ఎస్ నాయకులు గండేపల్లి నర్సయ్య అందజేశారు. అలాగే బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తుమ్మమల్లారెడ్డి, ఆర్థిక సహాయాన్ని అందజశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. ఖాజా పాషా, మాజీ మండల అధ్యక్షులు కూనూరు మహేష్ గౌడ్, మహిళా నాయకురాలు బండి లక్ష్మి , కాళ్ల రామకృష్ణ, ఆరీఫ్, రాములు గౌడ్, లాలు, గంపల రవి, సమ్మయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 కుటుంబాలకు నిత్యావసరాల సరుకులు పంపిణీ చేసిన మహిళలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



మండలంలోని పసర గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇటీవల వరదల వల్ల సర్వం కోల్పోయిన 30 కుటుంబాలకు మంగళవారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా నిత్యవసరాలైన వంట సరుకులు కొన్ని పంపిణీ చేశారు. పసర గ్రామానికి చెందిన యాస పూలమ్మ, సామ సరోజన, వెలిశాల ధనమ్మ, కొడిమాల జ్యోతి, కుంట వసుధ, మాచర్ల రజిత, మెస్ విజయ్‌కుమారి, నిమ్మల సుహాసిని, పిట్టల భాగ్యలక్ష్మి, ముంద్రాతి సరిత, సామ సమ్మక్కలు ఆర్థికంగా తలా కొంత డబ్బులు జమ చేసుకొని వరద బాధితులను ఆదుకోవాలని ఉద్దేశ్యంతో 30 కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు మహిళలు తెలిపారు. గ్రామంలో మహిళలు చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## రైతాంగానికి న్యాయమే జరుగుతుంది

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



అకాల వర్షాలు వరదలకు దెబ్బతిన్న భూముల రైతులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఏడీఏ శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలంలోని అమృతండా, కర్లపల్లి, లక్ష్మీపురం, మెద్దులగూడెం గ్రామాల్లో గుండ్లవాగు పరివాహక ప్రాంతంలో దెబ్బతిని కోతకు గురై ఇసుక మెటల్ వేసిన భూములను మండల వ్యవసాయ అధికారి కే.జితేందర్‌రెడ్డితో కలిసి సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం నాట్లు వేసిన పొలాలు, నాట్లు వేయబోయే పొలాలు కూడా వ్యవసాయానికి అక్కరకు రాకుండా పోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదేశానుసారం తాము సర్వే ప్రారంభించినామని త్వరలోనే నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అన్నారు. రైతులకు న్యాయం జరిగేందుకు వ్యవసాయ శాఖ శక్తి వచంన లేకుండా కృషి చేస్తుందని, ప్రస్తుత వ్యవసాయంలో రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు సాగాలని సూచించారు.

# బాల కార్మిక నిర్మూలన సామాజిక బాధ్యత



**మహబూబాబాద్, ప్రభాతవార్త**
బాలకార్మిక నిర్మూలన ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం ఎస్పి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్-9 బృందాలు దాడులు నిర్వహించి 31మంది బాలకార్మికులకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ వివిధ శాఖల సహకారంతో ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరిలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించి అనేకమంది కార్మికులకు విముక్తి కల్పించడం జరుగుతుందని అన్నారు. సిసిఎస్ డిఎస్పి మోహన్ నేతృత్వంలో ఆపరేషన్ ముస్కాన్ బృందాలు మహబూబాబాద్, తొర్రూరు సబ్‌డివిజన్‌లలో బాలకార్మికులను గుర్తించి వారిని సిడబ్ల్యూసి, డిసిపివోకు అప్పగించడం జరిగిందని, తదుపరి పిల్లలను చైల్డ్‌వేల్ఫేర్ కమిటీ ముందు హాజరుపరిచి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులపై మొత్తం 20కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో బాలకార్మిక వ్యవస్థ ఒకటని అన్నారు. పిల్లలను ఎవరైనా పనులో పెట్టుకుంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించినట్లేనని వారినపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనబడితే వెంటనే 100కి గాని, 1098చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్‌కు గాని ఫోన్‌చేసి సమాచారం అందించాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు.

# ఆటో డ్రైవర్ల అభ్యున్నతి కృషి

**యూనియన్ భవన నిర్మాణానికి రూ.30లక్షలు**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి, జూలై 1 ప్రభాతవార్త:**
ఆటో డ్రైవర్ల అభ్యున్నతికి తన వంతుగా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే భూపాలపల్లిలో పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో రూ.30లక్షలతో ఆటో యూనియన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ఆటో నడిపి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం బీఆర్ఎస్‌పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడారు. జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా చాలా మందికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులను అందించామని తెలిపారు. ఆటో నడిపే ప్రతీ ఒక్కరు ప్రభుత్వం పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ప్రతీ ఒక్కరు రోడ్డు, రవాణాశాఖ నియమ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలవేని అశోక్ యాదవ్ మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై ఎమ్మెల్యే చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. గతంలో ఆటోలకంటూ ప్రత్యేక అడ్డా లేకపోవడంతో అనేక ఇబ్బందులు తలెత్తాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆటో యూనియన్‌కు అడ్డా కేటాయించడంతో పాటు భవన నిర్మాణానికి కూడా నిధులు ఇవ్వడం పట్ల ఆటో డ్రైవర్లందరి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదంనంతరం ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు ఇరువురు ఆటో డ్రైవర్లకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, మునిసిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, నాయకులు మందల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తపాలకు ఎంటిఎస్ సమ్మయ్య సేవలు మరువలేనివి

**ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఊకంటి మహేందర్**

**కమలాపూర్ ఆగస్టు1 ప్రభాతవార్త:**
కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పులికంటి సమ్మయ్య 42 ఏళ్ల పోస్టల్ సేవలను అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, హుజురాబాద్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఊకంటి మహేందర్ రెడ్డి కొనియాడారు. మండల పోస్ట్ ఆఫీస్ లో ఎంటిఎస్ గా విధులు నిర్వర్తిస్తున్న సమ్మయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దంపతులను శాలువా, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి వీధి నిర్వహణలో చేసిన సేవలను మెచ్చుకున్నారు. అంనతరం దంపతులను సాంప్రదాయ పద్ధతిలో ర్యాలీగా ఇంటికి తీసుకువెళ్లి రిటైర్మెంట్ జీవితం సుఖశాంతులతో సంతోషంగా గడపాలని కోరారు. క్రమశిక్షణతో నిత్యం డ్యూటీ కోసం పరితపించే వ్యక్తి సమ్మయ్య అని ఆయన సేవలు పోస్టల్ శాఖలోని ప్రతి ఉద్యోగికి ఆదర్శనీయమని, పోస్టల్ శాఖ ఖాతాదారులతో స్నేహభావంతో ఉంటూ ఘనమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ నరేష్, కమలాపూర్ బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఆడెపు చంద్రమోహన్, పి3 హుజురాబాద్ బ్రాంచ్ అధ్యక్షులు రవికుమార్, కార్మదర్శి రజనీకాంత్, పి4 అధ్యక్షులు రాజు, కార్యదర్శి రఘురాం, విద్యాసాగర్, శ్రీనివాసచార్యులు, తవుటం తిరుపతి, కృష్ణారావు, అనిల్, కిరణ్, రవళి, గాయత్రి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మావోల సమాచారమిస్తే బహుమతిస్తాం.!

**జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**అటవీ ప్రాంతాల్లో గోడపత్రికలతో ప్రచారం**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:**
మావోల సమాచారం ఇస్తే..వారి పేర్లు గొప్యంగా ఉంచి తగిన బహుమతులు అందిస్తామని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పరిధిలోని మారుమూల అటవీ గ్రామాల్లో మావోల వివరాలు, ఫోటోలతో కూడిన కరపత్రాలను గోడలకు అంటించి ఆయా మండలాల పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రచారం చేశారు. జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో పోలీసులను అప్రమత్తం చేశారు. అలాగే, అమాయకపు ప్రజలను దోచుకుంటూ.. ప్రజల అభివద్ధిని అడ్డుకుంటున్న మావోలకు ఎవరూ సహకరించవద్దని కోరారు. వనంలో ఉండే మావోలు సాధించేది ఏమీ లేదని, వనం వీడి జనజీవన స్రవంతిలో కలవాలన్నారు. మావోయిస్టుల సమాచారం తెలిసిన వారు ఎస్పీ, 8712658100, ఓఎస్డీ 8712658101, కాటారం డీఎస్పీ 8712658104, భూపాలపల్లి డీఎస్పీ 8712658103లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచి.. మావోల స్థాయిని బట్టి రూ. 5 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు బహుమతి అందిస్తామని స్పష్టం చేశారు.



# సార్వత్రిక విద్య ఓపెన్ స్కూల్ ఎంతో సులభమైంది

**డ్రాపౌట్స్‌కి వరం లాంటిది... జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
సార్వత్రిక విద్య ఎంతో సులభమైందని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఓపెన్‌స్కూల్ ప్రాధాన్యతపై అవగాహనలో భాగంగా మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావుతో కలిసి తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి విద్యను అందించాలనే ధృకృథంతో మధ్యలో చదువు మానేసిన వారందరు వారియొక్క విద్యార్హతలు పెంపొందించుకొనుటకు, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మిళలు వివిధ వృత్తి పనుల వారు తమకు ఇష్టమైన పాఠ్యాంశాలను ఎంపిక చేసుకుని ఆదివారాలు సెలవు దినాలలో ముఖాముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో సంబంధిత రుసుము చెల్లించిప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు ఈనెల 31 చివరి తేదీ అన్నారు. జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ దూరవిద్య విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ కోర్సులను డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు, స్వర్గం ప్రకాశం, మహిపాల్‌రెడ్డి, అవినాష్, యాదగిరి, గౌతమ్, అంజయ్య పాల్గొన్నారు.



# హార్టికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు హర్షణీయం



**మహబూబాబాద్, ఆగస్టు01, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎంతో దూరదృష్టి గల నాయకుడని మహబూబాబాద్ జిల్లాకు హార్టికల్చర్ డిగ్రీకళాశాలకు అమోదం తెలుపడం హర్షణీయం అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరధలకు అధికారులను, ప్రజాప్రతినిధులను సమాయత్తం చేసి అందించిన సహాయ సహకారాలు అపూర్వమని ప్రజలే చెపుతున్నారని అన్నారు. వెంటనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసిన వర్షంతో నష్టపోయిన ప్రజలకు సహాయం కోసం రూ.500కోట్లు విడుదల చేయడం అభినందనీయం అన్నారు. అవాకులు, చవాకులు పెల్చే ప్రతిపక్ష పార్టీ నాయకులు తాము చేస్తున్న అభివృద్ధి, సిఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజాప్రయోజన పథకాలను క్షున్నంగా పరిశీలించి బిఆర్ఎస్‌పార్టీ గురించి మాట్లాడాలని ఏదిపడితే అది మాట్లాడి సిఎం కేసిఆర్, ఆయన కుటుంబంపై బురుదజల్లే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం అని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని వారే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టిన సీఎం కేసీఆర్ జిల్లా ఇవ్వడం దగ్గర నుండి మెడికల్ కళాశాల, ఇప్పుడు హార్టికల్చర్ కళాశాల, త్వరలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి పూనుకున్నారని అన్నారు. అంతేగాకుండా మహబూబాబాద్ జిల్లా వరంగల్‌కు దీటుగా అతివేగంగా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా తెలంగాణ అనతికాలంలో సిఎం కేసీఆర్ ఆధ్వర్యంలో దేశానికే తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని, అన్నిరాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నారని రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవడానికి అన్నిరాష్ట్రాలు తహతహలాడుతున్నాయన్నారు. అంతేగాకుండా ఆసరా పెన్షన్ వికలాంగులకు రూ.3016 నుండి 4016కు పెంచిన మహనీయుడని సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేదల పెన్నిదని చెప్పకనె చెప్పవచ్చన్నారు. ప్రతిక్షణం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. మనకు ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న మన నాయకునికి మనం వారికి ఇచ్చే బహుమతి రాబోయె ఎన్నికల్లో గెలిపించడమే లక్ష్యంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఎడ్ల వేణు, బానోత్ హరిసింగ్, విజయమ్మ, నేతలు మంగళంపల్లి కన్న, మడత వెంకన్న,నిమ్మల శ్రీను పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లను గుర్తించడంలో బల్దియా విఫలం


## నోటీసులు సమావేశాలతో సరిపెడుతున్న అధికారులు

## భయం గుప్పెట్లో నగర ప్రజలు పట్టించుకోని బల్దియా అధికారులు

## ప్రేక్షక పాత్ర పోషిస్తున్న స్థానిక కార్పొరేటర్లు

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ముందస్తుగానే గ్రేటర్ వరంగల్ నగరంలో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల యజమానులకు బల్దియా కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు వారికి నోటిసులు జారీ చేసిన విషయం తెలిసిందే.కాగా నోటీసులు అందుకున్న కొంతమంది యజమానులు ఆయా స్థానిక కార్పొరేటర్లతో సంప్రదింపులు జరపగా యజమానుల గోడు విన్న కార్పొరేటర్లు వాటి గురించి అధికారులతో కలిసి మేం చూసుకుంటాంలే అన్నట్టుగా వారికి భరోసా ఇవ్వడంతో పాటు బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారుల సలహాలతో ఆయా డివిజన్ల సంబంధించిన కొంతమంది బల్దియా అధికారులు,సిబ్బంది సూచనలతో దాదాపు 80 ఏండ్లకు పైబడి పగుళ్లు ఏర్పడి కూలిపోయే స్థితిలో ఉన్నటువంటి ఇండ్లకు సైతం మరమ్మత్తులు చేయించి కొత్త రంగులు వేసి దాదాపు 20 ఏళ్ల భవనంగా యజమానులు తీర్చిదిద్దుతున్నారు.బల్దియా అధికారుల నుండి నోటీసులు అందుకున్న కొంతమంది పాత భవన యజమానులు వారే స్వచ్ఛంధంగా బాధ్యతగా తొలగించుకుంటున్నారు. ముఖ్యంగా 24, 25, 27, 28 డివిజన్ల మెయిన్ రోడ్డు పక్కనే ఉండటం వలన నిత్యం అత్యంత రద్దీతో ఉండే ప్రాంతాలైనా పాత కూరగాయల మార్కెట్, మండి బజార్, జేపీఎస్ రోడ్డు చౌరస్తా, మెయిన్ స్టేషన్ రోడ్డును ఆనుకొని ఉన్న భవనాలు దాదాపు 80 ఏండ్లకు పైబడిన పాత భవనాలు అధిక సంఖ్యలో ఉన్నాయని వీటి యజమానులు లక్షల్లో అడ్వాన్సులతో పాటు నెలకు వేలల్లో కిరాయిలు వస్తున్నాయని భవనాలు తొలగించేందుకు మొగ్గు చూపడం లేదని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా గత సంవత్సరం మండి బజార్లో రాత్రికి రాత్రే వర్షాలకు పాత భవనాల గోడలు నాని ఉన్నపాటుగా భవనాలు కుప్పకూలి 5గురి ప్రాణాలు బలిగొన్న సంఘటనను కూడా మరిచి స్థానిక ప్రజాప్రతినిధులతో చెయ్యి కలిపి అధికారుల సూచనలతో డివిజన్లోని పాత భవనాలను కూల్చకుండా కాలం గడుపుతున్నారని దీంతో స్థానికంగా ఉన్న ప్రజలు ప్రాణాలను అరిచేతుల్లో పెట్టుకొని భయం గుప్పిట్లో జీవనం కొనసాగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇటీవల ఈ అంశంపై బల్దియా సమావేశాలలో పాల్గొన్న టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ప్రచారం మాధ్యమాలలో పత్రికల్లో వచ్చిన కథనాలకు భిన్నంగా వ్యవహరిస్తూ కమిషనర్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని బల్దియాలో గుసగుసలు వినబడుతున్నాయి.బల్దియా కమిషనర్ ఆదేశాలను పక్కపెట్టి ఇటువంటి సున్నితమైన అంశాలను డిప్యూటీ కమిషనర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయకుండా ప్రస్తుతం నోటీసులు జారీ చేశామా లేదా అని మిగతా వ్యవహారం సిబ్బందిపై తోసి వేయడం తప్ప చేసేది ఏమీ లేదని స్పష్టమవుతోంది.నగరంలోని పాత భవనాలు గుర్తించడంలో గాని గుర్తించిన వాటిని తొలగించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు,సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారని ప్రజా సంఘాలు ఇటు స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు.డివిజన్లలో జరుగుతున్న నూతన నిర్మాణాలపై ఉన్న శ్రద్ధ స్థానిక ప్రజల భద్రత అలాగే గతంలో కూలిపోయిన ఇండ్ల మధ్య కోల్పోయిన ప్రాణాలు ఆ సంఘటనలపై పాత భవన యజమానులకు అవగాహన కల్పించడంలో స్థానిక కార్పోరేటర్లు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.









# ముంపు బాధితులకు అండగా ఎమ్మెల్యే నరేందర్

## వారం రోజులకు సరిపడ నిత్యావసర సరుకుల పంపిణీ

## ఆర్టీసీ విలీనంపై తూర్పులో ఎమ్మెల్యే సంబరాలు



ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:
ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన బాధితులకు అండగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నిలుస్తున్నారు.వర్షాల సమయంలో వరదల్లో తిరుగుతూ సహాయక చర్యల్లో పాల్గొని బాసటగా నిటిచిన ఎమ్మెల్యే నరేందర్.మంగళవారం నియోజకవర్గంలో తీవ్రంగా ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో తన వ్యక్తిగతంగా వారానికి సరిపడా నితాయవసర సరుకులు ఎమ్మెల్యే నరేందర్ పంపిణి చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను తెలంగాణ ప్రభుత్వంలో విలీనం చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ బస్టేషన్ ఆవరణంలో ఆర్టిసి అధికారులు సిబ్బంది కార్మికులకు మిఠాయిలు పంపిణి చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, కూడా డైరెక్టర్ మోడెమ్ ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు మరిపెల్లి వినయ్, బిఆర్ఎస్ నాయకులు వడ్డెర కోటి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కళాశాల జనరల్ బాడీ సమావేశం

## హాజరైన ఎమ్మెల్యే నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ మహానగరం దేశాయిపేటలో సీకేఎం కళాశాల ప్రభుత్వ పరం చేస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ అయిన విషయం విధితమే అందులో భాగంగా మంగళవారం సీకేయం కళాశాల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలెక్టర్ ప్రావీణ్య, ఈ సమావేశానికి హాజరై చందా కాంతయ్య, విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి, అధ్యాపకులు, సిబ్బంది, రెగ్యూలరైజేషన్, అనేక అంశాలపై కూలంకుషంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం,అధ్యాపకులు కళాశాల కమిటీ హాజరయ్యారు.



# పత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



మామునూర్ ఆగస్టు1 ప్రభాతవార్త:
కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం ఖిలా వరంగల్ మండల పరిదిలోని మామునూరు, సింగారం, తిమ్మాపూర్ గ్రామాల్లోని ప్రత్తి పంటలను పరిశీలించారు. వర్షాల ఉధృతని తగ్గిన వెంటనే చీడ పీడల ఉధృతి ఎక్కువగా అయే అవాశం ఉందని రైతుల తగు జాగ్రతగా ఉండి సమయానికి అనుగునంగ సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజు సూచించారు. దీనిలో భాగంగా మొదటి దశలో పురుగు ఉధృతి తక్కువగా ఉన్నపుడు రసాయనిక పురుగు మందులకు బదులుగా వేప నూనెను పిచికారి చేయాలి. అధిక వర్షాల వలన ఎరుపు రంగాలోనికి మారిన ప్రత్తి పంట పైన 10 గ్రాయుల పోటాషియం నైట్రేట్ లేదా 19.19.19. 10 గ్రా.లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10కిలోల పోటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటి మీటర్ల దూరంలో వేసుకోవాలి. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువ ఉంటుంది. దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు ఒక గ్రామ్ కార్బండజిమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలని సూచించారు. ఈ పర్యటనలో శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.

# ఘనంగా సంపత్ రావు జన్మదిన వేడుకలు

కమలాపూర్ ఆగస్టు1 ప్రభాతవార్త:
కమలాపూర్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్మహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీటీసీలు అందరూ హాజరై ఘనంగా జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తడక శ్రీకాంత్, మౌటం అశోక్, అంబాల ఎంపీటీసీ గుర్రం వెంకటేశ్వర్లు, కమలాపూర్ ఎంపీటీసీ 3 మాట్ల అశోక్, అంబాల ఎంపీటీసీ ఇంజంపల్లి రమస్వామి, పంగిడిపల్లి ఎంపీటీసీ సుగుణాకర్ రావు, ఉప్పల్ ఎంపీటీసీ 2 తూర్పాటి అరుణ క్రాంతి, గణేష్, టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు దండబోయిన నరేష్, బోనగాని కిరణ్, తూర్పాటి ఉపేందర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలు



నడికూడ,ప్రభాతవార్త:
ప్రపంచ ఆటో యూనియన్ దినోత్సవం సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో వివిధ గ్రామాల ఆటో యూనియన్ డ్రైవర్లు వేడుకలు జరుపుకున్నారు.ముఖ్య అతిదులుగా ఎంపిపి మచ్చ అనసూర్య,బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి,సానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు, దళితబందు మండల కోఆర్డినేటర్ కర్ణాకర్ హజరయి వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు.ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ద్వారా అన్ని విదాల సహాయ సహకరాలు ఆటో డ్రైవర్లకు ఉంటాయని ఇటీవల ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేను కలివగా వారి సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యూత్ నాయకులు,వివిద గ్రామాల ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నడికూడ మండల అద్యక్షుడిగా చేలిక రాజు



నడికూడ,ప్రభాతవార్త:
ఆటో యూనియన్ నడికూడ మండల అద్యక్షుడుగా పులిగిల్ల గ్రామానికి చెందిన చేలిక రాజు ఎన్నికయ్యారు.నడికూడ మండల కేంద్రంలో వివిద గ్రామాల ఆటో డ్రైవర్లు సమావేశం ఏర్పాటు చేసి ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని.అద్యక్ష పదివికి సహకరించిన డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జనగామ వార్త

## రైస్‌మిల్లర్ల యజమానులతో కలెక్టర్ సమీక్ష

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ జిల్లాలోని రైస్‌మిల్లర్ల యజమానులతో సీఎంఆర్ 2022-వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వంనకు పంపించాల్సిన బియ్యంపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎంఆర్ 2022, 2023 వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వంకు పంపించాల్సిన బియ్యం గురించి మిల్లర్ల వారిగా వివరాలు అడిగి తెలుసుకుని ఇప్పటివరకు బియ్యం ప్రభుత్వంకు పంపుటకు ఆలస్యం చేసిన వారిని బ్లాకన లిస్ట్‌లో పెట్టి తగు చరనయలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి మిల్లర్లకు కేటాయించిన లక్ష్యం ప్రకారం పూర్తి చేయుటకు జిల్లాలోని సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు సమావేశాలు నిర్వహించి లక్ష్యం పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డీఎస్‌వో రోజారాణి, డీఎం సంధ్యారాణి, డీటీసీఎస్‌లు శ్రీనివాస్, దేవా, రా మిల్లర్ల సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, బెల్దె సతీష్, కిరణ్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, మిల్లర్లు హాజరయ్యారు.

## ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మంగళవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం)ల గోడౌన్ తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతిమాసంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ఈవీఎంల ను తనిఖీ చేయాల్సి ఉన్నందున జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఈఆర్వోస్‌లతో కలిసి గోడౌన్, సీసీ కెమెరాలను, భద్రతా చర్యలను తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, జనగామ ఈఆర్వో మురళీకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఏతేశాం అలీ, జనగామ తహసీల్దార్ పి.రవీందర్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ శంకర్ ఉన్నారు.

## పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ డిక్షనరీలు పంపిణీ

బచ్చన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :

లయన్స్‌క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పేద పిల్లలకు నోట్‌బుక్స్ డిక్షనరీలు, అంగన్‌వాడీ పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ నరెడ్ల బాల్‌రెడ్డి, పూర్వ జోనల్ చైర్మన్ జిల్లా రాజేశ్వర్, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# జిల్లాస్థాయి యువజనోత్సవాన్ని విజయవంతం చేయాలి

జనగామ టౌన్, ఆగస్టు1 ప్రభాతవార్త :



నెహ్రూ యువకేంద్రం వరంగల్ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం సౌజన్యంతో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు అజాధికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జనగామ యశ్వంతాపూర్‌లోని జనగామ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్స్(జిప్స్) కళాశాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమంలో యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, ఎన్‌వైకె యూత్ ఆఫీసర్ చింతల అన్వేష్, జిల్లా పౌరసంబంధాల అధికారి పి.రాజేంద్రప్రసాద్, ఎన్‌వైకె వాలంటర్ గుగులోతు బాపునాయక్‌లతో కలిసి ఆయన మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75వసంతాలుపూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని, ఆదర్శలాను, విలువలను వ్యాప్తిచేయడానికి విభిన్న సంస్కృతుల మధ్య ఐక్యతను సాధించేందుకు, జిల్లాస్థాయిలో సాంస్కృతిక, వక్తృత్వ, పెయింటింగ్, పద్యరచన మొబైల్ ఫోటోగ్రఫీ అనే ఐదురకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలు మంగళవారం, ఈనెల 5న శనివారం రోజున సమయం ఉదయం 9.30గంటల నుంచి ప్రారంభమవుతాయని, యువతీ యువకుల వయసు 15నుంచి 29సంవత్సరాల లోపు ఉండాలని, ఒక్కరు ఒక్కపోటీలో మాత్రమే పాల్గొనాలని తెలిపారు. పై విధంగా వివరించిన అన్నిపోటీలకు అంశం పంచప్రాన్ అమృత్‌కాల్‌లోని ఐదు అంశాలుగా నిర్ణయించబడిందని, డిస్ట్రిక్ట్ కల్చరల్ ఫెస్టివల్ పోటీలో పాల్గొనే బృందాలు జానపద, సాంప్రదాయ నృత్య రూపాల్లో మాత్రమే ప్రదర్శనలు ఇవ్వవలసి ఉంటుందన్నారు. డిక్లమేషన్ పోటీ హిందీలో గానీ ఇంగ్లీషులో గానీ ఏడునిముషాల పరిమితితో ఉంటుందని, కవిత రాయడం తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉంటుందని, పై పోటీలలో పాల్గొనదలుచుకున్న సభ్యులు ముందుగానే ఆన్‌లైన్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక్కొక్క కాంపిటిషన్‌లో పరిమితితో కూడిన నిబంధనలు ఉండటం వలన సత్వరమే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 0870-2958776, 9849677453 / 8374504583 / 9014338458 నంబర్లలో సంప్రదించాలని తెలియచేశారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామివ్రతం

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :



డివిజన్‌కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయంలో శ్రావణ పౌర్ణమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు శేషాచారి, రామాచారి వేదమంత్రాల నడుమ అష్టోత్తర, సహస్రనామార్చన, భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని పూర్తిచేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలనాథ స్వామి దేవాలయం ధర్మకర్తల కలకోట రంగాచార్యయాదమ్మ దంపతులు, కార్యక్రమ నిర్వాహకులు యాద శ్రీనివాస్ జయశ్రీ, తెల్లాకుల రామకృష్ణ రేవతి, గన్ను సుధాకరన, ప్రేమలత, గన్నుకార్తిక్ కళావతి, గౌరిశెట్టి శ్రీనివాస్‌లత, పాలకుర్తి సోమశేఖర్ శ్రీనివాస్ రజిత, బెలిదె వెంకన్న కావ్య దంపతులు, నూక రమేష్, జొన్నల మహేందర్, సరాబు అంనేయులు, అంచూరి శ్రీరాములు, నిర్మల, కవిత జ్యోతి, అరుణ, కొలిపాక సతీష్, దామోదర చారి, గోలి శ్రీనివాసన, మహంకాళి విజయన, జిల్లారాములు, ఉప్పలయ్య, రాజమౌళి తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన పార్టీ నాయకులు

చిల్పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :



చిల్పూర్ గ్రామ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో చిల్పూర్ కురుమసంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి చిల్పూర్ గ్రామ కరుమసంఘం కమ్యునిటి హాల్ కొరకు పదిలక్షలు అడగగా వారికి కమ్యునిటీ హాల్‌కోసం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్ పార్టీ ద్వారా కురుమ సంఘాలు, యాదవ్‌లు అభివృద్ధి చెందరారని తెలిపారు. అలాగే గౌడసంఘం కమ్యునిటి హాల్‌కోసం పదిలక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా గన్నేరు వాగు నుంచి వయా పల్లె కృష్ణాజి గూడెం, చక్రితండా వరకు బీటీ రోడ్డు కావాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాచర్ల ప్రవీణ్, నారగోని రాజు, సభ్యులు బోడపట్ల అనిల్, వడికుమార్, బోడ వెంకట్రాజం, దోకిరాజకొమురయ్య, బోదపట్ల రమేష్, బోడ విజయ్, బోడ లింగయ్య సభ్యులు కలవడం జరిగింది.

## జీపీ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో ఇబ్బందులు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు డివిజన్‌కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మెలో మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా జీపీ కార్మికులు ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. జీపీ కార్మికుల సమ్మెతో మండలంలోని అన్ని గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకపోయి దుర్వాసన వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రాత్రిపూట వీధిలైట్లు వేసేవారు లేక గ్రామాలు చీకటిమయం అవుతున్నాయి. పాములు తేళ్లు ఇండ్లలోకి చేరే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి న్యాయమైన కోరికలు తీర్చాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈసందర్భంగా జీపీ కార్మికులకు మద్దతు తెలుపుతూ నాయీబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు ఆరవ వార్డు సభ్యుడు కొలిపాక వేణు రూ.2వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల జేఏసీ అధ్యక్షుడు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, నాగరాజు, ఎండి.సలీం, కాసాని పెద్దులు, ఇస్లావత్‌రాజశేఖర్, రాజు, అనిల్, లాజర్, బోసు, రాజేంద్రప్రసాద్, కుంభంరాజు, వినయ్ పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఏసీపీ శ్రీనివాసరావు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 1 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘన్ పూర్ డివిజన్‌కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీగా సుందరగిరి శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఏసీపీని స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లి సీఐలు అల్లె రాఘవేందర్, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూర్, రఘునాథపల్లి, లింగాలఘణపురం ఎస్ఐలు జె.నాగరాజు, బి.వినయ్‌కుమార్, సిహెచ్.రఘుపతి, బి.ప్రవీణ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకె అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తాను గతంలో వర్ధన్నపేట ఏసీపీగా పనిచేసి సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు వెళ్లి స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీగా రావడం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణతోపాటు సమాజంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది నిత్యం పనిచేస్తుందన్నారు. కావున ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కోరారు.

# జిల్లాలో గిరిజన సంక్షేమ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్‌కు మెమోరాండం**

*జనగామ, ఆగస్టు 1 ప్రభాతవార్త :*
జిల్లాకేంద్రంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు మెమోరాండం అందచేశారు. ఈసందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మూడు నియోజకవర్గంలో గిరిజనులు వేలసంఖ్యలో ఉన్నారని అన్నారు. విద్యార్థులు జిల్లాకేంద్రంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్నారని అన్నారు. కానీ జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ కార్యాలయం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ రాక చదువుకు దూరం



అవుతున్నారని సమస్య చెప్పడానికి జిల్లా కార్యాలయం లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులంతా గిరిజన ఓట్లతో గెలిచిన తరువాత గిరిజన అభివృద్ధి గాలికి వదిలేశారన్నారు. కనీసం కార్యాలయం కూడా లేకపోతే సమస్య ఎక్కడ చెప్పుకోవాలో సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు ప్రజలకు చిన్నచూపు చూడటం సరేందికాదని అన్నారు. ఏ సంక్షేమ పథకాలు వచ్చినా ఎక్కడ పోతుందో తెలియని అయోమయంలో గిరిజన బిడ్డలు ఉన్నారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులంతా స్పందించి సమస్య పరిష్కారం చూపాలని కోరారు. లేనియెడల గిరిజన విద్యార్థులతో కలెక్టర్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు యాకన్నా నాయక్ పాల్గొన్నారు.

# రైతుబీమా పథకంలో అర్హులైన రైతులు పేరును నమోదు చేసుకోవాలి

*పాలకుర్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :*
రైతుబీమా పథకంలో అర్హులైన రైతులు తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బమ్మెర గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18నుంచి 59సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి పట్టా పాసుబుక్ కలిగిన ప్రతీ రైతు రైతుబీమా పథకంలో తమ యొక్క పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం 3556రూపాయల ప్రీమియం చెల్లించి రైతుకు భీమా చేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు కూడా నిర్లక్ష్యం చేయకుండా తమ యొక్క



గ్రామపరిధిలో ఏఈవోలను సంప్రదించి కావాల్సినటువంటి ధ్రువపత్రాలు అందించాలని అన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు రైతు కోఆర్డినేటర్లు రైతులను చెప్పిన పంట వేయాలని సూచించారు. నీటి వసతి కలిగి ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ముందుకు రావాలని ఈ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ మొక్కలకు డ్రిప్ సదుపాయానికి అందిస్తున్నటువంటి సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్‌ఫామ్ సాగుచేసి అధిక దిగుబుడులు గడించాలని చెప్పారు. ఆయిల్‌ఫామ్ మొక్కలకు 90శాతం సబ్సిడీ డ్రిప్ పైపులకు ఎస్సీ ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీతోను బీసీలకు 90శాతం సబ్సిడీతో ఇతరులకు 80శాతం సబ్సిడీలను ప్రభుత్వం రాయితీ అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పరశురాంనాయక్, బమ్మెర ఏఈవో రాధిక రైతులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్‌ను విజయవంతం చేయండి

**- ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి**

*కొడకండ్ల, ఆగస్టు1 ప్రభాతవార్త :*
రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవంను పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దుర్గారావు జిల్లా విద్యార్థిని విద్యార్థులు యువతకు సూచించారు. మంగళవారం మండలంలోని మీసేవ ఆధార్ కేంద్రాలను ఆయా నాయబ్ తహసీల్దార్ కోలా చంద్రమోహన్ టీఎస్ జిల్లా మేనేజర్లు దుర్గం రాకేష్ శర్మ, కోడెల రాజుతో కలిసి ఆకస్మిక తనిఖీచేశారు. ఈసందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ వివిధ రకాల ఆవిష్కరణలలో నైపుణ్యం కలిగిన ఆవిష్కరణలను రూపొందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం రకరకాల కార్యక్రమాలను ఏర్పాటు



చేసిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థి యువకులు ఇన్నోవేటర్ నూతన ఆవిష్కరణలను ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తుందని 9100678543 నంబర్‌కు వాట్సప్ ద్వారా ఇన్నోవేటర్ పేరు, ఫోన్‌నంబర్, గ్రామం, మండలం, ఇన్నోవేషన్ పేరు, ఇన్నోవేటర్ గురించి క్లుప్తంగా ఐదు వ్యాఖ్యాలు రెండునిముషాలలో ఉన్న నిడివిడి, ఇన్నోవేటర్ ఫోటో, ఆగస్టు 5వ తేదీ నాటికి పంపాలన్నారు. ఉత్తమ ఇన్నోవేటర్లను గుర్తించి ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. జిల్లాలోని అన్నిగ్రామాల ప్రజలు పదిసంవత్సరాల క్రితం ఆధార్‌కార్డు దిగిన ప్రతీ ఒక్కరుఓటరు ఐడీకార్డుతో ఆధార్ కేంద్రానికి లేదా మీ గ్రామాలకు వచ్చే ఆధార్ క్యాంపుకు వెళ్లి ఆధార్‌కార్డును రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. సెప్టెంబరు 30నాటికి ఆన్‌లైన్‌లో ఉచితంగా ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. మీసేవలో కుల ధ్రువీకరణపత్రాలు జారీ చేయు స్టేషనరీ నంబర్‌ను నిర్వాహకులు విధిగా తమవద్ద రికార్డులో నమోదు చేసుకోవాలని దరఖాస్తుదారుల ఫోన్ నంబర్ సంతకం విధిగా తీసుకోవాలని లేనిచో ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. మండల మీసేవలో ఫోరం అధ్యక్షులు సతీష్, అజయ్, నాగరాజు పాల్గొన్నారు.

# పేద ప్రజల కుటుంబాలను ఆదుకుంటాం

**-నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్**

*బచ్చన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :*
పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవడంలోనే సంతృప్తి ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొన్నె గ్రామ నిరుపేద దళిత కుటుంబానికి చెందిన చెవుల సురేష్ ఇటీవలె అనారోగ్యంతో మరణించగా స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ గ్రామానికి వెళ్లి కుటుంబ



సభ్యులను పరామర్శించి రూ.10వేలు వ్యక్తిగత ఆర్థికసాయంను కుటుంబ సభ్యులకు అందచేశారు. భవిష్యత్‌లో కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు. అలాగే మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ బండకింది బాలనారాయణ సతీమణిబాలమణి ఇటీవల మృతిచెందగా వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొన్నె గ్రామ సర్పంచ్ వేముల వెంకటేష్, ఎంపీటీసీ మల్గ నర్సమ్మ, మన్‌సాన్‌పల్లి సర్పంచ్ పంజాల శ్రీధర్, ఎంపీటీసీ గూడెపు శ్రీలత, మాజీసర్పంచ్ బండకింది సింగరయ్య, నాగపురి సర్పంచ్ బండమీది కరుణాకర్, పాక్స్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ చెవుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

# 6న మండల సర్వసభ్య సమావేశం

*బచ్చన్నపేట, ఆగస్టు1 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట కార్యాలయంలో ఈనెల 6న ఉదయం 11గంటలకు ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి అధ్యక్షతన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో రఘురామకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు శాఖల వారీగా నివేదికలతో హాజరు కావాలన్నారు. అలాగే మండలంలోని అందరు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, జడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

# జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

*రఘునాథపల్లి, ఆగస్టు 1 ప్రభాతవార్త :*



గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రనాయకుడు మేకల నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం 27వ రోజుకు చేరుకుంది. ఈసమ్మెకు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు సంఘీభావం తెలపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత కొద్దిరోజులుగా సమ్మెచేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని వారు మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు కొయ్యడ మల్లేశ్, ముప్పిడి శ్రీధర్, చింత సుశీల స్వామి, బిర్రు లక్ష్మీ, ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ పాల్గొన్నారు.

# అమ్మవార్లకు అధికమాస వాయినాలు

*జనగామ కల్చరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త :*
వైశ్యభవన్‌లో దేవాలయ పూజారి యల్లంబట్ల ప్రసాద్‌శర్మ పర్యవేక్షణలో అధికశ్రావణ మాసం సందర్భంగా అమ్మవార్లకు అనగా అధికమాస వాయినాలు వాసవికన్యకా పరమేశ్వరి మాతకు 33రకాలు, పార్వతి అమ్మవారికి 33రకాలు, శ్రీసీతాదేవి అమ్మవారికి 33రకాలు, మొత్తం 99రకాల అధికమాస వాయినాలు ఇవ్వడం జరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటగా పెద్దఎత్తున మహిళలచే ఊరేగింపుగా దేవాలయంకు చేరుకోవడం జరిగింది. తదుపరి పారాయణం, అమ్మవార్లకు ప్రత్యేకపూజ కార్యక్రమాలు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున ప్రారంభించగా తదుపరి అమ్మవార్లకు అధిక శ్రావణమాస వాయినాలు ఇవ్వడం జరిగింది. 33మంది అమ్మవార్లకు సువాసినీ పూజ చేయడం జరిగింది. వాసవి కన్యకాపరమేశ్వరి సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పజ్జూరి గోపయ్య, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్త, ప్రోగ్రాం నిర్వహణ ప్రతినిధులు తడకమల్ల నరసింహారావు, తడకమల్ల సుజాత, అయిత శ్రీనివాస్, పూజారులు అవ్వరుప్రసాదన, త్రిపురారి ఈశ్వర్, ఆర్యవైశ్య మహిళా సంఘం, వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎన్నో ఏళ్ల కల నెరవేరింది.!

**- భూపాలపల్లి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి**

*భూపాలపల్లి, జూలై 1 (ప్రభాతవార్త):*

ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల ఎన్నో ఏళ్ల కలను తెలంగాణ ప్రభుత్వం సాకారం చేసిందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. మంగళవారం డిపో ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం డ్రైవర్లు, కండక్టర్లు చేయగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా డ్రైవర్లు, కండక్టర్లను గుర్తించడం ఎంతో సంతోషకరమన్నారు. ఉద్యోగ భద్రత ఏర్పడనుందని ఆమె స్పష్టం చేశారు. ఆర్టీసీ బలోపేతానికి, ఆర్టీసీ సంస్థ లాభాల బాటలో నడిపేందుకు ప్రతీ ఒక్కరు తోడ్పాటును అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో గొప్ప నిర్ణయం తీసుకుందని, ఆర్టీసీ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కండక్టర్లు, డ్రైవర్ల తరుపున తాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిపోలోని అధికారులు, సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్ల పాల్గొన్నారు.

## మోరంచపల్లి బాధితులకు బ్రిక్స్ అసోసియేషన్ చేయూత

*భూపాలపల్లి రూరల్, జూలై 1 (ప్రభాతవార్త):*



భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి వరద ముంపు బాధితులకు సాయి గణపతి బ్రిక్స్ అసోసియేషన్ సభ్యులు చేయూతను అందించారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలకు బ్రిక్స్ సభ్యుల నుంచి సేకరించి రూ. 84 వేల రూపాయలను 69 మంది బాధిత కుటుంబాలకు అందించారు. ఒక్కో కుటుంబానికి రూ. వేయి చొప్పున అందించి మానవతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరునగరి వేణు, చిదురాల రవిందర్‌రెడ్డి, బొమ్మినేని రాజిరెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, బోయిని వినోద్‌కుమార్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్రకు హోంగార్డుల వినతి

*భూపాలపల్లి, జూలై 1 (ప్రభాతవార్త):*

పోలీస్‌శాఖలో విధులు నిర్వహిస్తున్న తమను ప్రభుత్వంపర్మినెంట్ చేయాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. మంగళవారం మంజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. పోలీస్ కానిస్టేబుళ్ల మాదిరిగానే తాము కూడా విధులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవ చూపి పర్మినెంట్ అయ్యేలా చూడాలని కోరారు. ఆరోగ్య భద్రతా, ఉద్యోగ భద్రతా, పర్మినెంట్ బెనిఫిట్స్‌లాంటివి ఏమీ అందకుండా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో హోంగార్డులు ముత్యాల మొగిళి, బొజ్జపల్లి శంకర్, సీతారానాయక్, మల్లేష్, కుమార్, కిరణ్, వెంకటేష్, రాజేందర్, తిరుపతిరెడ్డి, సారయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిటిడే సత్యనారాయణ వత్రాలు

*నల్లబెల్లి,ఆగస్టు 1, (ప్రభాతవార్త*

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి వైష్ణవ ఆలయాలలో సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహించడంలో భాగంగా స్థానిక సీతారామాలయంలో ఈ వ్రతాలను నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తలు కొండా లక్ష్మణస్వామి, కొండా కృష్ణస్వామిలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాంబాబు, మురళి, నరహరి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రాజేంద్రప్రసాద్, తదితర భక్తులు పాల్గొన్నారు.



## ముంపునకు గురైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు**

*నడికూడ,(ప్రభాతవార్త):*



ఇటీవల భారీ వర్షాలకు ముంపుకు గురైన బాధితులను ఆదుకోవాలని నడికూడ మండల కేంద్రానికి చెందిన మాల మాహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు ప్రభుత్వాన్ని కోరారు. ముంపుకు గురైన ప్రాంతాలను మాలమహానాడు నాయకులు సందర్శించి వారి దుర్భర పరిస్థితిని చూసి బాధితులకు దుప్పట్లు, బియ్యం అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలకు 2 లక్షలు, చనిపోయిన వారికి 20 లక్షలు, గృహలక్ష్మి పథకం కింద డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సంపూర్ణ స్వచ్ఛతకి కొడ్వటూరు గ్రామం ఆదర్శం

*బచ్చన్నపేట, ఆగస్టు1 (ప్రభాతవార్త :*



సంపూర్ణ స్వచ్ఛతకు కొడ్వటూరు గ్రామం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర బృందం ప్రతినిధి శ్యాంకుమార్ సెల్వరాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్రంలో అమలవుతున్న పల్లెప్రగతి కార్యక్రమం వాటి నేపథ్యంలో జరుగుతున్న స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కార్యక్రమం అమలు వాటి ఫలితాల విశ్లేషణకై జనగామ జిల్లాలోని బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామపంచాయతీని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల బృందం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి, కార్యదర్శి రూప చైతన్యతో గ్రామపంచాయతీలో సమావేశమై గ్రామ వివరాలు, గణాకాలు తెలుసుకుని క్షేత్రస్థాయిలో ప్రతీ ఇంటికి రెండు గుంతల మరుగుదొడ్ల సుస్థిరమైన ఇంకుడుగుంతలు, మురుగు కాలువల చివరన కమ్యూనిటి ఇంకుడు గుంతలు నిర్మించిన వారు గ్రామంలో ఎక్కడో చెత్తాచెదారం, లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉడటం చూసి గ్రామంలో ప్రజలను చైతన్యం చేసేలా గోడలపై విభిన్నరకాల సూక్తులు, చిత్రాలుచూసి ముగ్దులైనట్లు బృందం ప్రతినిధి శ్యాంకుమార్, ఐఏఫ్సీ స్పెసలిస్ట్ సెల్వరాజ్ ఏకెఎఫ్ పేర్కొన్నారు. ఈ గ్రామం సంపూర్ణ స్వచ్ఛతకు చక్కని ఉదాహరణగా కనిపిస్తుందని గ్రామంలోని పరిసరాలు, పల్లెప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్‌ను చూసి తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, ఎస్‌బీఎం డీసీ కర్ణార్, వీవోఏలు గంగం వాణి, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రిజర్వేషన్ల అమలులో ముఖ్యమంత్రి మోసం

*చెన్నారావుపేట, ఆగస్టు 1, (ప్రభాతవార్త*



12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి గిరిజనులకు మరోసారి మోసం చేస్తున్నారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని శంకరం తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌కి రాజీనామా చేసి దారవత్ బుద్దు ఆధ్వర్యంలో మాదవరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారని ,కేసీఆర్ చెప్పే మాయ మాటలు విని మోసపోయారని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయని ఈ సందర్భంగా అన్నారు. దళిత, గిరిజనులకు 2 పడకల గది కట్టిస్తామని ఓట్లు దండుకోని మొహం చాటేసిన కేసీఆర్‌కి బుద్ది చెప్పడానికి ప్రజలు ఏకమౌవుతున్నారని ఈ సారి కేసీఆర్ చెప్పే మాయ మాటలు వినే పరిస్థితిలో లేరని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి సాధిస్తారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పెండె రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, గోపాల్ నాయక్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మంద యాకయ్య గౌడ్, నన్నెబోయిన రమేష్ యాదవ్, సిద్దేన రమేష్, తప్పేట రమేష్, గ్రామ సర్పంచ్ భద్రు నాయక్, హనుమ నాయక్, వీరన్న నాయక్, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పారదర్శకతతో విధులు నిర్వహించాలి

*నల్లబెల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త*



వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులు పాదర్శకతతో విధులు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి హరితహారం నిర్వాహణ తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి వారికి సాధ్యమైనంత తొందరగా సమస్య పరిష్కారం అయ్యేవిధంగా చూడాలని ఆయన సూచించారు. విధి నిర్వాహణ పారదర్శకంగా నిర్వహించి ప్రజలకు వలు సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు బాధ్యతగా ఉద్యోగులు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. వీరి వెంట స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎంపిపి ఊడ్గుల సునిత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పనులు ప్రారంభం

*నల్లబెల్లి, ఆగస్టు 1, (ప్రభాతవార్త*

మండలంలోని మూడు చెక్కలపల్లి గ్రామం నుండి కొండాపురం గ్రామ వరకు 25లక్షల వ్యయంతో మంజూరి అయిన రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ పూలసింగ్, మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మూడు చెక్కలపల్లి గ్రామం నుండి బర్లగడ్డ మీదుగా కొండాపూర్ గ్రామం వరకు మట్టి రోడ్డు పనులు మంజూరి అయ్యాయని ఈ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన పేర్కొన్నారు. స్థానికులు సెహ్రూజీ, దారావత్ బొజ్యా, హచ్చా, పాల్గొన్నారు.

# ఆర్టీసీ వ్యవస్థను ప్రభుత్వంలోకి విలీనం చేయడం హర్షణీయం

మహబూబాబాద్, ప్రభాతవార్త

ఆర్టీసీ వ్యవస్థను ప్రభుత్వశాఖలోకి విలీనం చేయడం హర్షణీయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం నుండి ఆర్టీసీ డిపో వరకు బైక్‌లపై నాయకులతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్టీసీ సిబ్బందితో కలిసి సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే స్వయంగా నడిపి సిబ్బందితో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కార్మికుల పక్షపాతి



అని నిరంతరం కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తారని అన్నారు. ఇప్పటి నుండి ఆర్టీసీ ప్రభుత్వరంగంలో ఒక భాగంగా ఉండడం సంతోషకరం అని అన్నారు. కార్మికులందరు కష్టపడి పనిచేసి ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అంతేగాకుండా సిఎం కేసిఆర్ మహబూబాబాద్ జిల్లాకు హార్టికల్చర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసినందున జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, జెడ్పిటిసి ప్రియాంక, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, బుజ్జి వెంకన్న, అశోక్, ఆవుల వెంకన్న, గోగుల రాజు, ఆర్టీసీ సిబ్బంది, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, భారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలి

గార్ల, ఆగష్టు1 (ప్రభాతవార్త):

మండల పరిధిలో ప్రజలు, రైతులు నష్టపోయిన ఇండ్లు, పంటలు, పోలాల నష్టానికి ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారంతో పాటు రక్షణచర్యలు చేపట్టాలనిఅఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. తుఫాన్‌తో నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పురవీధుల్లో ప్రదర్శన ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాతోపాటు వినతిపత్రం అందించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల కురిసిన తుఫాన్‌తో మండలంలో అనేక గ్రామాలలో ఇల్లునేలమట్టం, రోడ్లన్ని దెబ్బతిని ఎన్నో అవస్థలు ఎదుర్కోంటున్నా ఇప్పటి వరకు అధికారులు గ్రామాలో సందర్శించిన పాపానా పోవడం లేదన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంటపొలాలు వరదనీటితో మేటలు వేసినాయి,అంతేకాకుండా నారుమడులు కొట్టుక పో యాయని దీంతో రైతులకు భారిగా నష్టం




వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించడమే కాక రక్షణ చర్యలు చేపట్టి ఆదుకొవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్ర మంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్, మట్టపల్లి వీరభద్రం, సక్రు, చిన్నవీరు, రంగమ్మ, వెంకన్న, సర్వయ్య, చిన్న, తదితరులున్నారు.

## పోరిక సాయిశంకర్ జన్మదిన వేడుకలు

గార్ల, ఆగష్టు1 (ప్రభాతవార్త):



యూత్ కాంగ్రేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక సాయి శంకర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రేస్ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం యూత్ కాంగ్రేస్ నాయకులు గోసు నగేష్‌యాదవ్ ఆధ్వర్యంలో పోరిక సాయిశంకర్ జన్మదిన కేక్ ఏర్పాటు చేసి మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్‌తో కలిసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. స్నేహానికి మారుపేరుగా, యువతకు మార్గదర్శకంగా నిలుస్తు వెన్నుతట్టిప్రోత్స హిస్తు యూత్‌కాంగ్రేస్ రాజీలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో శంషాద్‌బేగం, మెరుగు వినోద్, విఠల్‌నాయక్, కోల కుమార్‌గౌడ్, ఎల్లంకీ సాయికుమార్, నానిగౌడ్, దీకొండరాము, తదితరులున్నారు.

## బాలికల వసతిగృహాన్ని తక్షణమే ప్రారంభించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు01, (ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్‌లో బాలికల వసతిగృహాన్ని వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా, డివిజన్ కార్యదర్శులు కెలోతు సాయికుమార్, గుగులోతు సూర్యప్రకాష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యార్థులతో కలిసి పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల ప్రారంభమై నెలలు గడుస్తున్నా వసతిగృహాన్ని నిర్మించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇదేక్కడ బయటపడుతుందోనని విద్యార్థిసంఘాలను, మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఇది పూర్తిగా అప్రజాస్వామికం అన్నారు. తక్షణమే సర్కులర్ ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దశలవారి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తరుణ్, అజయ్, ప్రియాంక, సరిత, ఆశ, ఇందు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

కురవి,ఆగస్టు 01, (ప్రభాతవార్త

మండలంలో ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మాట్లాడుతూ.. మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల భవనాలుశిథిలావస్థకుచేరాయని,పాఠశాలల్లో మూత్రశాలలు లేవన్నారు. మండలంలోని మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని అన్నిపాఠశాలలకు వర్తింపజేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు01, (ప్రభాతవార్త



మోడీ ప్రవేశపెడుతున్న కార్మిక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు, రాష్ట్ర కార్యదర్శి బి.మధులు పిలుపునిచ్చారు. మంగళవారం కమిటీ సమావేశంలోమాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న మండల కేంద్రాల్లో, 10న జిల్లాకేంద్రంలో జరిగే మహాపడావ్‌లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లానాయకులు ఆకుల రాజు ,సమ్మెట రాజమౌళి, కందునూరి శ్రీనివాస్, వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న, మల్లయ్య, మౌనిక, శ్రీశైలం, మల్లేశం, సంపూర్ణ, స్నేహబిందు, ఉప్పలయ్య, అప్పిరెడ్డి, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీగురుకులంలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,ఆగస్టు01, (ప్రభాతవార్త

మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో అవుట్‌సోర్సింగ్ ప్రతిపాధికన టీచింగ్ పోస్టులను భర్తీ చేయుటకు జిల్లాలోని డోర్నకల్ నందు మైనార్టీ గురుకుల పాఠశాల టి.జి.టి ఇంగ్లీష్, పి.జి.టి సోషల్ రెండు పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. స్త్రీలు మాత్రమే అర్హులని, ఇంగ్లీష్‌తోపాటు పి.జి పూర్తిచేసి బి.ఈ.డి ఉత్తీర్ణత సాధించాలని ఉండాలన్నారు. ఇట్టి పోస్టులకు మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం ఉండాలని తెలిపారు. అర్హులైన వారు నేటి నుండి ఈ నెల 7వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు జిల్లా నివాసులై ఉండాలన్నారు. డెమో టిఎంఆర్ఈఐఎస్ సొసైటి హైద్రాబాద్ నందు నిర్వహించునని అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాతో విద్యార్హత నకలు కాపిని ఉదయం 11నుండి సాయంత్రం 4గంటల వరకు కలెక్టరేట్‌లోని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం ఎఫ్.17మొదటి అంతస్తులో సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు 7396691373, 9885983942 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## కృష్ణమూర్తి స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

మరిపెడ, ఆగస్టు01, (ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ అధ్యక్షుడు కాసం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూపోరాటాలు ఉధృతం చేయాలని తెలంగాణ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భాణాల రాజన్న పిలుపునిచ్చారు. మంగళవారం కృష్ణమూర్తి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పాతపాలు వద్దు.. తల్లిపాలు ముద్దు



మరిపెడ, ఆగస్టు01, (ప్రభాతవార్త

పుట్టిన పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే తల్లిపాలు శ్రేష్ఠకరమని పోతపాలు వద్దు తల్లిపాలే ముద్దు అని మరిపెడ మున్సిపాలిటి వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం మరిపెడ ఓసి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త ముదిరెడ్డి శ్రీలత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలు పుట్టగానే వెంటనే ముర్రుపాలు తాపించాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న సంతుల్యహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటి కేంద్రంలోని బ్యాంకు కాలనీ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ కారంపూడి శ్రీమతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణీలకు, బాలింతలకు, తల్లిపాల ప్రాముఖ్యతపై వారికి వివరించారు. ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్పర్ మాధవి, గర్భిణీలు రాధిక, ఉమారాణి బాలింతలు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం




మరిపెడ, ఆగస్టు 01, (ప్రభాతవార్త

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి సహకరించాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశమందిరంలో ఎంపిపి అరుణరాంబాబు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు మూడునెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా భారీ వర్షాలు కురువడంతో మారుమూల గ్రామాలతోపాటు గిరిజన తండాలలో సీజనల్ వ్యాదులు సోకకుండా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్యశిభిరాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల అధికారులందరు స్థానికంగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందేవిధంగా చూసే బాధ్యత ఆయా గ్రామ కార్యదర్శులదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి, వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, ఎంపిడివో కెలోతు దన్‌సింగ్, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, తాహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఇంచార్జ్ ఎంపివో రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలి

సీరోలు, ఆగస్టు01, (ప్రభాతవార్త

విద్యార్థిని విద్యార్థులందరు వ్యక్తిగత శుభ్రతను అలవర్చుకోవాలని డాక్టర్ విరాజిత అన్నారు. మంగళవారం ఏకలవ్య బాలికల గురుకులంలో కురవి పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. గురుకులంలో 208మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థిని విద్యార్థులందరు ప్రతిరోజు శుభ్రతపాటించాలని, ఉతికిన దుస్తులను మాత్రమే ధరించాలన్నారు. ఈ వైద్యశిభిరంలో డాక్టర్లు సురేందర్, మౌనిక, సుమతి, ఎఎన్ఎంలు సునిత, శ్రీలత, ఆశా కార్యకర్తలు అనూష, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో టీచర్‌గా 'ఎమ్మెల్యే శంకర్‌నాయక్'

**విద్యార్థుల పాఠ్యాంశాలపై**
**నుండి ఫీడ్‌బ్యాక్**
**కనీసం ఎక్కాలు రావడం**
**లేదని విచారం**
**కస్తూర్బా పాఠశాల భవనంను**
**పరిశీలించిన ఎమ్మెల్యే**



నెల్లికుదురు,ఆగష్టు 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో టీచర్‌గా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అవతారమెత్తిన వైనం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా బాలికల పాఠశాల భవనం ఇటీవల కురిసిన వర్షానికి లీకేజీ కావడంతో స్లాప్‌నుండి నీరు పడ్తున్న క్రమంలో విద్యార్థిని ఇబ్బందులకు గురౌతున్నారని, అదే విదంగా పాఠశాల కాంపౌండ్ అక్కడక్కడ కూలిపోవడంతో చెరువు నీరు పాఠశాల ప్రవారిలోకి రావడం, పాఠశాల గ్రౌండ్ సమతలం చేయడం వంటి సమస్యలను పరిశీలించాడానికి పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమస్యలను పరిశీలిస్తున్న క్రమంలో తరగతుల వారిగా విద్యార్థుల సంఖ్యను తెలుసుకుని 10వ తరగతి క్లాస్ రూం చూపించండి ప్రిన్సిపాల్‌కు తెలుపడంతో క్లాస్‌రూం కు ఎంట్రి ఇచ్చిన ఎమ్మెల్యే తనదైన శైలితో టీచర్‌గా మారి మీకు మీ టీచర్లు చెప్పిన పాఠ్యాంశాలపై అడుగుతానని మీరు ఏం నేర్చుకున్నారో, టీచర్లు ఏమి చెప్తున్నారో చూస్తామని ప్రశ్నలు అడుగుతూ తొమ్మిది ఇంటు ఐదు ఎంత అని ఎమ్మెల్యే అడుగగా విద్యార్థులను సరైన సమాదానం రాకపోవడంతో, మరో ఒకటి, రెండు ప్రశ్నలు అడిగి ఇది మనం చదువు కుంటున్నా విద్యా పరిస్థితి, ఇదిగో చూడండి సర్పంచ్ యాదన్న అని విచారం వ్యక్తం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యేతో పాటు పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయం

తొర్రూరు,ఆగస్టు 01,ప్రభాతవార్త



ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయడం హర్షనీయమని, సీఎం కేసీఆర్ నిర్ణయంతో ఆర్టీసీ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని తొర్రూరు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేయడానికి హర్షిస్తూ ఆర్టీసి ఉద్యోగులు మంగళం డివిజన్ కేంద్రంలోని డిపోలో సంబరాలు నిర్వహించారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పువ్వాడ అజయ్, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంతో ప్రతి ఐదు సంవత్సరాలకోసారి వీరికి కూడా పీఆర్‌సీ అమలు కానుందని, ప్రభుత్వ బెనిఫిట్స్ కూడా అందనున్నాయన్నారు. ఆర్టీసిని సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడంతో కార్మికులతో పాటు ఆర్టీసీ రూపు రేఖలు మారనున్నాయని తెలిపారు. కొత్త బస్సుల ఏర్పాటు, డిపోలో సౌకర్యాల ఏర్పాటు తదితర నిర్ణయాలు కూడా తీసుకునే అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. కేబినెట్ మీటింగ్‌లో ప్రభుత్వం టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వంలో విలీనం చేస్తామని నిర్ణయించడం హర్షనీయమన్నారు. ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 2011లో సకల జనుల సమ్మె సమయంలో ఇచ్చిన హామీ, తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికుల పాత్రను గుర్తి ంచి సీఎం కేసీఆర్ పెద్దమనసుతో మమ్ములను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం మరిచిపోలేమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆర్టీసీ కార్మికులను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ఏర్పడి నంకనే మాకు న్యాయం జరిగిందని, ప్రభుత్వ శాఖలకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాడన్నారు. అంతకు ముందు వరకు మా బతుకులు దుర్భరంగా ఉండేవని, ఇప్పుడు ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడం వల్ల మాకు చాలా ప్రయోజనం జరుగుతుందన్నారు. 2019లో మేం సమ్మెకు వెళ్లినప్పుడు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నదే మా ప్రధాన డిమాండ్ ఉండేదని, అప్పుడే సీఎం కేసిఆర్ మాకు సూచన ప్రాయంగా హామీ ఇచ్చాడన్నారు. ఆ హామీని నిలబెట్టుకున్నడన్నారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి కుటుంబం సంబురాలు చేసుకుంటున్నదన్నారు. డిపో ఎస్టిఐ రజిత రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు మల్లికార్జున్, సమ్మద్, తిరుమల్ రావు, ఆర్‌ఎస్ కుమార్, ఎన్ విఎం చారి, నారామణ, ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్మికులకు పెద్దపీట వేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

తొర్రూరు,ఆగస్టు 01,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అన్ని రంగాల కార్మికులకు పెద్దపీట వేస్తున్నారని మున్సిపల్ చైర్మన్, తొర్రూరు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలో రక్షణ లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి (మేకల) యాకయ్య ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్ల సేవ వెలకట్టలేనిదని అన్నారు. అన్ని రంగాల కార్మికులకు చేయితనిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఆటో కార్మికుల కొరకు కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి కేసిఆర్ ప్రభుత్వం ప్రోత్సహించిందని. మునిసిపల్ కౌన్సిలర్లు గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, తొర్రూరు లోకల్ ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు మంగళపల్లి ప్రసాద్, సభ్యులు యాకూనాయక్, పల్లె సోమయ్య, నాగరాజు, గారె యాకయ్య, చిలుక మల్లేష్, రాజు, బందు యాకయ్య, భానోతు శ్రీను, వెంకటేశ్వర్లు, పత్తేపురం శ్రీను, తొర్రూరు మండల ఆటో యూనియన్ కార్యదర్శి కొండల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

నెల్లికుదురు, ఆగష్టు 1, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్స వంను పురస్కరించు కుని టిఏడియు మండల గౌరవ అధ్యక్షులు కసరబోయిన విజయ్ యాదవ్ పాల్గొని, డ్రైవర్ల సంఘం యూనియన్‌తో కలిసి ఆటో ర్యాలీ నిర్వహించి, కేక్‌ను కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వ్యాకరణచారీలతోపాటు పలువురు అటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

ఇనుగుర్తి,ఆగష్టు 1, ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని మీఠ్యాతండాలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మీఠ్యాతండాకు చెందిన గుగులోతు శంకర్ (42) తన పొలంలో నాటు వేసుకోవడానికి వరాలు చెక్కి సిద్ధం చేస్తుండగా, అదే తండాకు చెందిన ఇద్దరు రైతుల మోటర్లకు సంబందించిన విద్యుత్‌వైర్లు పొలంలోనుండి పోవడంతో గమనించకుండా వరాలు చెక్కుతున్న క్రమంలో మృతుడు అక్కడిక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి బార్య దీప, ఇద్దరు కూమార్తెలు ఉన్నారు.

# పేదవాని గురించి అలోచించే ఏకైక ప్రభుత్వం : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**పాపుల పాలనలో కనీసం వర్షాలు**
**కురవలేదు**
**కేసిఅర్ పాలనలో**
**వర్షాలతో సశ్యశామలం**
**ముఖ్యమంత్రి సహాయనిధి**
**చెక్కుల పంపిణీ**
**మాల,గౌడ,పద్మశాల**
**కులస్తులకు కమ్యునిటీ భవనాలు**



నెల్లికుదురు, ఆగష్టు 1, ప్రభాతవార్త

భారతదేశంలో అనునిత్యం పేదలసంక్షేమానికి పాటుపడే ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం కేసిఅర్ తెలంగాణ ప్రభుత్వమేనని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా 12మంది లబ్దిదారులకు రూ.3లక్షల 59 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసిఅర్ పాలనలో నేడు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా పడుతున్నాయంటే అది ముఖ్యమంత్రి కేసిఅర్ సుఫరిపాలకు నిదర్శనం అన్నారు. నాడు కాంగ్రేస్, టిడిపి ప్రభుత్వాల హాయంలో ప్రజలకు సంక్షేమాలు అందలేదని, పేదలను పట్టించుకోలేదని, అందుకే అపాపులు పాలించిన సమయంలో ప్రకృతికూడకోపం వచ్చి కనీసం వర్షాలు పడలేదన్నారు. నేడు కేసిఅర్ పాలనలో వర్షాలు పడ్తుండటంతో పాడిపంటలు సశ్యశ్యామలం అవుతున్నాయన్నారు. కేసిఅర్ పాలనలో ప్రతి ఇంటికి ఏదో విధమైన సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. ప్రజలకోసం ఇవన్నీ చేస్తున్న కేసిఅర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలువాలని, కల్లబొల్లి మాటలతో మీముందుకొచ్చే పార్టీల నాయకులను పట్టించుకోవద్దని, రాబోవు ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని, బిఅర్ఎస్ ప్రభుత్వంపై దుసుప్రచారం చేసె పార్టీల నాయకుల మాటలను తిప్పికొట్టి, బిఅర్ఎస్ పార్టీ గెలుపుకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాల, గౌడ, పద్మశాల కులస్తులకు కమ్యునిటీ భవనాలు నిర్మాణం చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని కులసంఘలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, వర్కింగ్ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, యాసం రమేష్‌స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, రైతు బందు జిల్లా, మండల కోఆర్డీనేటర్లు బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీరామగిరి, ఎర్రబెల్లిగూడెం పిఏసిఎస్ చైర్మెన్లు గుండా వెంకన్న, పొనుగోటి దేవేందర్‌రావు, సర్పంచ్, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బీముడు, బత్తిని అనీల్‌గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య, నాయకులు పులి రామచంద్రు, నెల్లికుదురు ఉప సర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య, కుల సంఘాల నాయకులు ఆశోద బాస్కర్, వెంకటేశ్వర్లు, యాలాద్రీతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ముర్రుపాల ప్రాధాన్యతను గుర్తించాలి

గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు ముర్రుపాల ప్రాధాన్యతను గుర్తించాలని, పిల్లలు పుట్టిన తర్వాత ఆరు మాసాల వరకు ఖచ్చితంగా తల్లిపాలు మాత్రమే పట్టాలని దాని వల్ల తల్లి బిడ్డలకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి నిలోఫర్‌అజ్మీ సూచించారు. అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం ఆవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా జగన్నాయకులగూడెం, గోవిందాపురం, గూడూరులోని అంగన్‌వాడీ కే ంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సిడిపిఓ పాల్గొని మహిళలకు అవగాహన కలిగించారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని వారం రోజుల పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రసవానికి దగ్గరలో ఉన్న గర్భిణీలు, బాలింతలను కేంద్రాల్లో హాజరు పరచి వారికి తల్లి పాలు, ముర్రు పాల ప్రాధాన్యత, రొమ్ము, గర్భసంచి కా ్యన్సర్ల గురించి, పిల్లలకు తల్లిపాలతో పాటు అందించాల్సిన అనుబంధ పోషకాహారం గురించి వివరించడం జరుగుతుందని అన్నారు. కాన్పుకు కాన్పుకు మధ ్య ఖచ్చితంగా దూరం ఉండాలని సూచించారు.



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతల కు అవసరమైన సేవలు అందించడం జరుగుతున్నదన్నారు. మొదటి రోజు ఈ మూడు గ్రామాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పలువురు గర్భిణీలకు సీమంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, ఎఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఆటోడ్రైవర్స్ దినోత్సవం

కేసముద్రం, ఆగస్టు 1, ప్రభాతవార్త



ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో ఈ వేడుక నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ తిరుపతి కేక్ కట్ చేసి ఆటో డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌నాయకుడు నీలం దుర్గేష్, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్‌లు డ్రైవర్లకు ఖాకీ యూనిఫామ్ ్స పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవనోపాధి కొరకు ఆటోలు నడుపుకుంటున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. వారి సంక్షేమం కొరకు రూ. వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని, మండల కేంద్రంలో ఆటో భవన్‌ను ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లుగా ఉన్న దళితులందరికీ దళిత బంధు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి బత్తిని సురేందర్, దొనికల రాజు, జానీ, నాగేశ్వర్‌రావులతో పాటు కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, అమీనాపురం సర్పంచ్ రమేష్, ఎఎంసి డైరెక్టర్ హరీష్‌నాయక్ పాల్గొన్నారు.

## పొనుగోడు పాఠశాలలో అధికారుల విచారణ

గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త



మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలను మంగళవారం ఎమ్యీఓ శ్రీదేవి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం కాంతారవులు మరో మారు సందర్శించారు. పాఠశాల హెచ్‌ఎం పూల్‌సింగ్‌పై ఎస్‌ఎంసి ఛైర్మన్ జమీల్ విదా ్యశాఖ ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదు నేపథ్యంలో ఈ విచారణ చేపట్టారు. వారం రోజుల క్రితమే అధికారులు విచారణ చేపట్టినప్పటికీ ఫిర్యాదు దారుడైన ఎస్‌ఎంసి ఛైర్మన్ ఆరోజు హాజరు కాకపోవడంతో విచారణను వాయిదా వేసారు. కాగా మంగళవారం జరిగిన విచారణకు ఎస్‌ఎంసి ఛైర్మన్ హాజరు కాగా ఆయన పాఠశాల హెచ్‌ఎంపై 15 అంశాలపై చేసిన ఫిర్యాదుల గురించి అధికారులు అంశాల వారీగా విచారణ జరిపారు. గ్రామ సర్పంచ్ నలమాస వెంకన్న కూడా ఈ విచారణకు హాజరయ్యారు. విచారణ పూర్తి చేసిన తర్వాత విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఎస్‌ఎంసి ఛైర్మన్‌తో సర్పంచ్ మాట్లాడారు. పాఠశాలకు రాకుండా ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల అభివృద్ధి పేరుతో సేకరించిన విరాళాల వివరాలను కూడా పేరెంట్ ్స ముందు ఉంచాలని, రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సర్పంచ్ కోరినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని అర్ అండ్ అర్ కాలనీ గ్రామానికి చెందిన చెడుపాక ఐలయ్య(ఎర్ర) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మంగళవారం సర్పంచ్ చెడుపాక కుమారస్వామి పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఉప సర్పంచ్ కన్నేకటి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కడియం వెంకటయ్య, చెడుపాక సొమక్క, చిన్న వీరయ్య, మల్లేష్, మండల నాయకులు యాకయ్య, గ్రామ పార్టీ ఉప అధ్యక్షులు ఐలయ్య, ప్రదాన కార్యదర్శి చెడుపాక ఎల్లయ్య, ఎస్‌ఎంఎస్ ఛైర్మన్ చెడుపాక ప్రభాకర్, చెడుపాక అంజయ్య, కృష్ణమూర్తి, రవి, ఎర్ర కృష్ణ పాల్గొన్నారు.

## దుప్పట్లు పంపిణి చేసిన జర్నలిస్టులు



కేసముద్రం, ఆగస్టు 1, ప్రభాతవార్త

కేసముద్రం మండల కేంద్రంలో ఫుట్‌పాత్‌పై జీవనం గడుపుతున్న నిరుపేదలకు టియూడబ్ల్యూజే 143 యూనియన్ మండల అధ్యక్షుడు ఎసళ్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల జర్నలిస్టులు దుప్పట్లు, ఆహార పా ్యకెట్లు, పండ్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దోమలు బాగా పెరిగాయని, దీని వల్ల ఏ ఆసరా లేకుండా రోడ్లపై ఉండే నిరుపేదలకు దుప్పట్ల అవసరం గుర్తించి వాటిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గాజుల రవి, తాడూరి ఉమేష్, రవిచంద్ర, యాకన్న పాల్గొన్నారు.

## భక్త మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసరాల పంపిణీ

గోవిందరావుపేట ప్రభాతవార్త:

మండలలోని పసర గ్రామంలో భక్త మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో పలువురు వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించినట్లు సంఘం అధ్యకులు ముంద్రాతి ప్రవీణ్ తెలిపారు. మంగళవారం మండలంలోని పసర గ్రామంలో ఇటీవల వరదల వల్ల సర్వస్వం కోలోయిన పాపాన సిద్దు, దుబాసి సాంబయ్యల కుటుంబాలకు భక్త మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి వంద కిలోల బియ్యం 5కేజీల నూనే, 5 కేజీల కందిపప్పు చొప్పున ఇతర నిత్యవసరాలను కూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యకులు వడ్డేపల్లి కృష్ణ, ప్రదాన కార్యదర్శి ఇంజుపూరి సూర్యప్రకాష్, కోషాధికారి ఖ్యాతం సూర్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పెద్దరామయ్య, యాదగిరి, రాజయ్య, నాగయ్య, సునాల్, సతీష్, ఐలయ్య, అశోక్, సుబ్బారావు, శ్రీను, కృష్ణ, సరళ, రవళి, పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడానికి కృషి చేయాలి



గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

గూడూరు మేజర్ గ్రామపంచాయతి పరిధిలో ఈ వర్షాకాలం విజృంభించే సీజనల్ వ్యాధుల నివారణకు సమన్వయంతో కృషి చేయాలని సర్పంచ్ రమేష్‌నాయక్ కోరారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం పాలకవర్గ సభ్యులు, వైద్య సిబ ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతి ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు కూడా ఈ వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపాలని కోరారు. మురికి నీరు రోడ్లపైకి రాకుండా ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. బహిరంగ మల విసర్జనకు దూరంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, పంచాయతి కార్యదర్శి భీమానాయక్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**గాజులగట్టు గ్రామంలో..**

మండలంలోని గాజులగట్టు గ్రామంలో కూడా మంగళవారం సీజనల్ వ్యాధులు,పారిశుద్య కార్యక్రమాలపై పంచాయతి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామంలో పారిశుద్య చర్యల పట్ల తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. సమావేశంలో సర్పంచ్ పడిగె వసంతరమేష్, కార్యదర్శి సత్తయ్య, వైద్య సిబ్బంది, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

గూడూరు, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ గ్రామానికి చెందిన తోట కొమురమ ్మ ఇటీవల మృతి చెందగా సీతానాగారం గ్రామ యంగ్ ఇండియా సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి 50 కేజీల బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో భూక్య మంగీలాల్, మైదం రాజు, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ పార్టీ ఇంచార్జిల నియామకం

రాయపర్తి, ఆగస్టు 1, ప్రభాతవార్త

మండలంలోని 39 గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ ఇన్చార్జిలను మంగళవారం నియమించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు.బందనపల్లి, కొత్తూరు ఇన్చార్జిగా మద్దెల వెంకటేష్, పీకే తండా, సూర్య తండా ఇన్చార్జిగా చాపురం సాయిలు, పేరికెడు, కొండాపురం ఇన్చార్జిగా వల్లపు కుమార్, గణేష్‌కుంట తండా, రాగన్న గూడెం ఇన్చార్జిగా బైరి వెంకట్రాజం, గటికల్, పానిష్ తండా ఇన్చార్జిగా భూక్య సమ్మయ్య, ఊకల్, బాలాజీ తండా ఇన్చార్జిగా చిన్నపాక ఎల్లయ్య, జగన్నాథపల్లి, దుబ్బ తండా ఇన్చార్జిగా గబ్బెట బాబు, మైలారం, ఆర్ అండ్ ఆర్ కాలనీ ఇన్చార్జిగా ఓరుగంటి వెంకన్న, మొరిపిరాల పణ్యానాయక్ తండ ఇన్చార్జిగా ముకల సుధాకర్, వాంకుడోత్ తండా, పోతిరెడ్డిపల్లి ఇన్చార్జిగా గూగులోతు యాకుబ్, కాట్రపల్లి బురహాన పల్లి ఇన్చార్జిగా మందమూరి అశోక్, కోలన్ పల్లి, జయరాం తండా, ఆరెగూడెం ఇన్చార్జిగా కృష్ణమాచార్యులు, కేశపురం,ఎర్రకుంట తండా సూరపు రాజేశ్వరరావు, కొండూరు, జింకురం తండా ఇన్చార్జిగా ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తిరమలాయపల్లి, గన్నారం ఇన్చార్జిగా గునావత్ రవి, రాయపర్తి, జేతురామ్ తండా ఇన్చార్జులుగా కోతి వీరన్న, మచ్చ రమేష్, మహమూబ్నగర్ ఇన్చార్జిగా జనగాం యాకయ్య, సన్నూరు, బాలునాయక్ తండా ఇన్చార్జిగా భూక్య రవి, వెంకటేశ్వరపల్లి, జయరాం తండా ఇన్చార్జిగా కుంట రమేష్‌లను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మున్సిపల్ అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టాలి

మహబూబాబాద్,ప్రభాతవార్త

జిల్లాలోని మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అభివృద్ధి ఎస్‌డిఎఫ్ పనులను కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని రెండు ఎకరాల స్థలంలో పిల్లల పార్కు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పార్కులలో కూర్చునేందుకు బెంచీలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. నూకల రాంచంద్రారెడ్డి విగ్రహం ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పార్కింగ్ ఏర్పాటు చేయాలని, ఫౌంటెన్ నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా కళాక్షేత్రం, తహశీల్దారు



కార్యాలయం భవనాల నిర్మాణ పనులు సర్వేపల్లి విగ్రహం నుండి పత్తిపాక వెళ్లే రోడ్డు పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. విద్యుత్‌పోల్స్ తరలింపు ప్రక్రియ వేగవంతంగా ఉండాలన్నారు. ఐటిడిఏ ఇంజనీరింగ్ అధికారులు రహదారులు మురుగుకాలువ పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డేవిడ్, పబ్లిక్‌హెల్త్ ఈఈ రంజిత్‌కుమార్, కమీషనర్లు ప్రసన్నరాణి, రాజు, మున్వర్‌అలీ, సరస్వతి, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపతిపల్లి జడ్పీపాఠశాలలో కొరవడిన మౌళిక వసతులు!





### ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

చిల్పూర్, ఆగస్టు1 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో ఆరవ తరగతినుంచి పదవ తరగతి వరకు 97మంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా వీరికి చదువుతోపాటు మౌళిక వసతులు కొరవడి చాలా ఇబ్బందులకు గురవుతున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. పాఠశాలలో కనీసం త్రాగునీరు లేక మూత్ర విసర్జనకు సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. పాఠశాలలోని సమస్యలు, వసతులపై జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, ఎంఈవో భగవాన్, అధికారులు తగు చర్యలు తీసుకుని పాఠశాలలో వసతులు కల్పించాలని విద్యార్థులు కోరారు. అదేవిధంగా పాఠశాలలో సామాన్యశాస్త్ర ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లినందున 6,7తరగతులకు సామాన్యశాస్త్రం, 8,10 తరగతులకు జీవశాస్త్రం బోధించేందుకు ఉపాధ్యాయులు లేనందున గత సంవత్సరం భౌతికశాస్త్రం/జీవశాస్త్రంలో విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గ్రామానికి దూరంగా ఉన్నందున డిప్యూటేషన్‌పై ఈ పాఠశాలలో పనిచేయడానికి ఎవరూ సుముఖత చూపడం లేదని, అలాగే పాఠశాలలో బాలురు, బాలికలకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టేందుకు గాను మన ఊరు మనబడిలో భాగంగా పాతవి కూల్చివేశారని, కొత్తవి ఇంకా నిర్మాణం కాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీరు సంపులో నిల్వ ఉంటుందని తాగడానికి పనికి రాకుండా పోతుందన్నారు. పాఠశాలలో తాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు వాపోయారు. కాగా, పాఠశాలలో చేపట్టిన పనులు వేగవంతంగా చేయాలని కాంట్రాక్టర్‌కు పలుమార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని అయినాకూడా పట్టించుకోవడం లేదని, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల హెచ్‌ఎం శ్రీకాంత్ కోరారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాలలో నెలకొన్న సమస్యలు తీర్చేందుకు కృషిచేయాలని కోరారు.

**మాకు జీవశాస్త్రం బోధించే టీచర్‌లేక మా సీనియర్లు ఫెయిల్ అయ్యారు..:**

**జి.అనూష(పదవ తరగతి)**



మాకు జీవశాస్త్రం బోధించే టీచర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. మా సీనియర్ వాళ్లే ముగ్గురు నలుగురు టీచర్ లేకపోవడంతో ఫెయిల్‌కావడం జరిగింది. మాకు జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయుడు ఉంటే మేము టెన్ బై టెన్ ర్యాంకు సాధిస్తాం. అదేవిధంగా పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందికి గురవుతున్నాము.

**పాఠశాలలో మౌళికవసతులు లేక ఇబ్బందులు..: యు.రమ్య(6వ తరగతి)**

మాకు సామాన్యశాస్త్రం బోధించే టీచర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. సబ్జెక్టు చాలా కోల్పోతున్నాం. అదేవిధంగా పాఠశాలలో మూత్రశాల లేక, తాగునీటి వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నాము.



## జాతీయ విపత్తు కింద కేంద్రం ఐదు కోట్లు కేటాయించాలి

### యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్



ప్రభాతవార్త-హన్మకొండ:

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుకింద 5 వేల కోట్ల రూపాయలను కేటాయించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం హనుమకొండలోని పలు వర్ష ప్రభావిత ప్రాంతాలలో చాడ వెంకట్ రెడ్డి సిపిఐ నాయకులతో కలిసి సందర్శించారు.అనంతరం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్తులకు తీరని నష్టం జరిగిందని,రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వరద బాధిత ప్రాంతాలలో పర్యటించి వెళ్లడంతో సరిపోదని,కేంద్రం నుండి ఆర్థిక సహాయం అందించాలని అన్నారు.అలీగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కేవలం రూ.500 కేటియించడం కంటి తుడుపు చర్యగానే మిగులుతుందని, వరద ముంపు ప్రాంతాలలో శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరంగల్, హనుమకొండ పట్టణాలలో నాలలు కబ్జాకు గురయ్యాయని,చెరువులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించావలరని, వాటి వల్లనే కాలనీలు ముంపుకు గురయ్యాయని అన్నారు. ప్రజాప్రతినిధుల, నాయకుల అండతోనే నాలలపై పెద్ద భవనాలు నిర్మాణం జరిగిందని, దాని వల్లనే రోడ్లపైకి,ఇండ్లలోకి వరద నీరు చేరుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు పర్యటించారు. నయీంనగర్ పెద్ద మోరీ,జవహర్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.

## వరద ముంపు బాధిత కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా కిట్ల పంపిణీ



ఏటూర్‌నాగారం, ఆగస్టు 1, ప్రభాతవార్త:

భారీ వర్షాలు, వరదల కారణంగా వరద ముంపుకు గురైన మల్యాల, కొండాయి వరద ముంపు బాధిత కుటుంబాలకు ఐటీడీఏ ద్వారా 120 కిట్లను పీవో అంకిత్ మంగళవారం బాధితులకు అందజేశారు. తక్షణ సహాయం కింద ఒక బ్లాంకెట్, బెడ్‌షీట్, టవల్, రెండు చీరలు, రెండు టీషర్ట్‌లు, రెండు లోయర్‌లు, ప్లేట్లు 2, గ్లాసులు 2 గల కిట్లను ఏటూర్‌నాగారంలో పోస్టు మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ మరియు గిరిజన భవన నందు గల పునరావాస కేంద్రాల వద్ద బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పునరావాస కేంద్రాలలో భోజన వసతులు సక్రమంగా అందేలా చూడాలని ఏటిడీఓ దేశీరామ్‌ను ఆదేశించారు. శానిటేషన్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎంపీడీఓను ఆదేశించారు. పునరావాస కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ఏటిడీఓ దృష్టికి తీసుకురావాలని బాధితులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఏపీవో వసంతరావు, డిడి పోచం, ఎస్‌ఓ రాజక్ కుమార్, ఏటిడిఓ దేశీరామ్, జెడిఎం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి జిల్లా:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా కె. వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై భూపాలపల్లికి వచ్చారు. ఈ సందర్భంగా ముందుగా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

## మన ఊరు మన బడి పనులను పర్యవేక్షించిన కలెక్టర్



దుగ్గొండి, ఆగస్టు 1, ప్రభాతవార్త:

మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో మన ఊరు మనబడి పనులను కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా పాఠశాల బృందం కృషి చేయాలని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిటిసి పిండి కుమారస్వామి, సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం కనుకయ్య, ఎంఇవో చదువుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మిత్రుల ఆర్థిక సహాయం

మామునూర్ ఆగస్టు1 ప్రభాతవార్త:

ఖిలా వరంగల్ మండలం మమునూరు క్యాంప్ క్యాంప్ హై స్కూల్లో పదవ తరగతి 2001 తో 2002 బ్యాచ్ లో మరణించిన కుటుంబాలకు మంగళవారం తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. ఖిలా వరంగల్ మండల కేంద్రంలోని గత సంవత్సరం క్యాంప్ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుండగా తేనెటీగలు కుట్టి మైదం దయాకర్, మామునూరు గ్రామంలో అనారోగ్యంతో మరణించిన చిత్ర మమత, మామునూర్ గ్రామానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ మిత్రురాలు ఎండి షాహేద భర్త రహీముద్దీన్ ఇటీవల వేరువేరు కారణాల వలన వీరు మరణించడం జరిగింది. వివిధ కారణాల వలన మరణించిన వీరి కుటుంబాలకు వారి తోటి మిత్రులు ఎండి జరిగింది. వివిధ కారణాల వలన మరణించిన వీరి కుటుంబాలకు వారి తోటి మిత్రులు ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున ఆర్థిక అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్ను వినయ్ బాబు, ఇనుముల సురేష్, అబ్బోజు కోటి, సింగారపు హరీష్ ఎండి, షబానా తదితరులు పాల్గొన్నారు.